TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




ఆదివారం ఫిబ్రవరి 8, 2026 | సంపుటి :01 | సంచిక :23 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# ఇది గ్రేట్ న్యూస్..

## ట్రంప్‌నకు థాంక్స్: మోదీ

- భారత్--అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారు
- ఇది రెండు దేశాలకు గ్రేట్ న్యూస్ అని ప్రధాని మోదీ వ్యాఖ్య
- ఒప్పందానికి కృషి చేసినందుకు ట్రంప్‌కు మోదీ కృతజ్ఞతలు
- భారత ఉత్పత్తులపై 50% సుంకాలు ? 18%కు తగ్గింపు
- భారత్ నుంచి 500 బిలియన్ డాలర్ల దిగుమతులకు అమెరికా అంగీకారం
- భారత ఎగుమతిదారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ అవకాశం



భారత్- అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారైంది. ఇరుదేశాలు చేసిన సంయుక్త ప్రకటనపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు . ఇది ఇరుదేశాలకు గుడ్ న్యూస్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

“భారత్, అమెరికాలకు ఇది మంచి శుభవార్త. ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందానికి ఫ్రేమ్‌వర్క్‌ను ఖరారు చేశాం. మన దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం, వ్యక్తిగత నిబద్ధతతో కృషి చేసిన ట్రంప్‌నకు కృతజ్ఞతలు. ఇది మన భాగస్వామ్యం, పెరుగుతున్న నమ్మకం, చైతన్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది భారత్‌లోని రైతులు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్ ఆవిష్కర్తలు, మత్స్యకారులకు కొత్త అవకాశాలు సృష్టిస్తుంది. ఇది ‘మేక్ ఇన్ ఇండియా’ లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. దీనిద్వారా మహిళలు, యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి” అని మోదీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. 2లో..

## నడి సంద్రంలో చమురు స్మగ్లింగ్.. పట్టుకున్న కోస్ట్‌గార్డ్



నడి సముద్రంలో చమురు స్మగ్లింగ్ చేస్తున్న ఓ ముఠాను భారత కోస్ట్‌గార్డ్ సిబ్బంది సమర్థవంతంగా అడ్డుకున్నారు. ముంబయికి 100 నాటికల్ మైళ్ల దూరంలో నిర్వహించిన ఆపరేషన్‌లో మూడు నౌకలను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భారత ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్ లో అనుమానస్పద కదలికలను కోస్ట్‌గార్డ్ అధికారులు గుర్తించారు. దీంతో సమీపంలోని ఓడల రాకపోకలపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో మూడు నౌకలను అడ్డుకుని తనిఖీ నిర్వహించారు. సిబ్బందిని విచారించారు. ఈ క్రమంలో చమురు స్మగ్లింగ్ బండారం బయటపడింది. ప్రస్తుతం ఘర్షణలు జరుగుతున్న వివిధ దేశాల నుంచి తక్కువ ధరకు చమురును సేకరించి 2లో..

## హైదరాబాద్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్ని ప్రమాదం

హైదరాబాద్: నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ నుంచి దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. మొదటి అంతస్తులోని కంప్యూటర్ ల్యాబ్‌లో తొలుత మంటలు చెలరేగి భవనానికి వ్యాపించాయి. దీంతో కార్యాలయంలోని సిబ్బంది బయటకు పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. ఐదు ఫైరింజన్లతో మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రమాదానికి షార్ట్‌సర్క్యూటే కారణంగా తెలుస్తోంది. ఘటనాస్థలికి నార్త్‌జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. 2లో..



## కూటమి ప్రభుత్వం విజయాలు మరో 20 ఏళ్లు కొనసాగాలి: రామ్మోహన్ నాయుడు



రాజమహేంద్రవరం: 2047 నాటికి వికసిత భారత్ నిర్మాణమే లక్ష్యంగా బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు(ఝఎశీష్ట్రఝఅ ఛీఝఱఎబ) అన్నారు. రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. వికసిత్ భారత్ దిశగా ప్రధాని మోదీ నాయకత్వంలో ఎన్నో సంస్కరణలు చేశారని చెప్పారు. రాజకీయాలు పక్కన పెట్టి 120 కోట్ల మంది భవిష్యత్‌ను నిర్దేశించే విధంగా, యువత ఆశయాలు, ఆకాంక్షలు ప్రతిబింబించేలా బడ్జెట్ నిర్మాణం సాగిందని పేర్కొన్నారు. వచ్చే 20ఏళ్లు 7శాతం వృద్ధి రేటు కొనసాగించేలా నిర్మలా సీతారామన్ బడ్జెట్ రూపొందించారని చెప్పారు.

రాష్ట్ర రైల్వే ప్రాజెక్టులకు రూ.10,134 కోట్లు, అమరావతి కోసం రూ.1,120 కోట్లు బడ్జెట్‌లో కేటాయిచారని తెలిపారు. 2లో..

## కాంగ్రెస్‌ను ఓడించేందుకు భాజపా, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం: సీఎం రేవంత్‌రెడ్డి

- పరిగిలో జరిగిన బహిరంగ సభలో సీఎం ప్రసంగం
- రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగుతోంది అని వెల్లడి
- అప్పులు ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం
- ఎన్నికల్లో పోటీ చేయలేక చీకటి ఒప్పందాలకు దిగుతున్నాయని విమర్శ
- ఫెవికాల్ బంధంలా భాజపా--బీఆర్ఎస్ కలిశాయి అని వ్యాఖ్య

పరిగి: రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. “గత పాలకులు చేసిన తప్పులను సరిచేస్తూ పాలన కొనసాగిస్తున్నాం. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం. అప్పులున్నా.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో నిలబడి కొట్లాడాలి కానీ, చీకటి ఒప్పందాలు చేసుకొని ఫెవికాల్ బంధంతో భాజపా, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని కుట్రలు చేస్తున్నాయి. బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారు. కాంగ్రెస్‌తో పోరాడటం మావల్ల కాదని భాజపాతో బీఆర్ఎస్ కలిసిపోయింది. భాజపా అభ్యర్థుల బీఫామ్‌లు బీఆర్ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి ఏర్పడింది. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, భాజపా ప్రయత్నించలేదు. ప్రధాని మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. పెళ్లి పెద్దను చూసి పిల్లను ఇస్తే.. పిల్లగాడు పనికి రాకపోతే ఏం చేయాలి?మోదీని చూసి ఓటేస్తే.. గల్లీ భాజపా నేతలు పనిచేయకపోతే మోదీని అడగలేము కదా?పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, భాజపా నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదు. అడగకుండానే ప్రజలు ఓటేసేవారు. ఓట్లు కావాలి కానీ, ప్రజల సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ.38వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. 2లో..



## ఏపీలో సరికొత్త సాంకేతిక విప్లవం.. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి శ్రీకారం

- ఏపీలో సరికొత్త సాంకేతిక విప్లవానికి శ్రీకారం
- అమరావతిలో ‘క్వాంటమ్ వ్యాలీ’ భవనానికి శంకుస్థాపన
- తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో 50 ఎకరాల్లో నిర్మాణం



అమరావతి: దేశ భవిష్యత్తు సాంకేతిక రంగాన్ని మలుపు తిప్పే చరిత్రాత్మక ఘట్టానికి అమరావతి వేదికగా ముందడుగు పడింది. ప్రపంచ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో రూపొందించిన ‘అమరావతి క్వాంటమ్ వ్యాలీ’ భవన నిర్మాణానికి శనివారం పునాదిరాయి పడింది. దీని ద్వారా దేశంలో క్వాంటమ్ విప్లవానికి నాయకత్వం వహించే అవకాశం రాష్ట్రానికి రానుంది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెం గ్రామంలో ‘క్వాంటమ్ వ్యాలీ’ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీని కోసం ప్రభుత్వం 50ఎకరాలు కేటాయించింది. 2లో..

## మోదీ తెచ్చిన గ్రామ్ జీ చట్టం దుర్మార్గం



- ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం నిర్వీర్యం చేసింది
- గాంధీ పేరు తొలగించడం జాతిపితకు అవమానం
- రాష్ట్రంపై 5 వేల కోట్ల అదనపు భారం
- కాంట్రాక్టర్ల కోసమే కొత్త ఉపాధి చట్టం
- పాత పథకం పునరుద్ధరణ వరకు పోరాటం

తిరుపతి జిల్లా కోటపోలూరులో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి రచ్చబండ నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తోందని షర్మిల రెడ్డి విమర్శించారు. పథకం నుండి గాంధీ పేరు తొలగించడం దారుణమని, మోదీ అభినవ గాడ్సేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. 2లో..

## కాంగ్రెస్ వచ్చాక భూముల ధరలు పాతాళానికి పడిపోయాయి: హరీశ్‌రావు



2లో..

## కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే.. రేవంత్‌రెడ్డిని అడ్డుకున్నదెవరు?: కిషన్‌రెడ్డి



2లో..

# ఎమ్మెల్యే నల్లమిల్లి కి వినతి పత్రం





**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి, అనపర్తి):**
అంగన్వాడీలకు వేతనాలు పెంపు,మిగిలిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లు గా మార్పు,సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ ఏపీ అంగన్వాడి వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ సభ్యులు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. శనివారం అనపర్తి మండలం రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కి సమర్పించిన వినతి పత్రంలో అంగన్వాడిలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న 1810 మినీ వర్కర్లకు రిలాక్సషన్ ఇచ్చి మెయిన్ సెంట్రల్ గా మార్చాలని, గ్రాట్యుటీ అమలకు గైడ్ లైన్స్ రూపొందించాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని, అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు,హెల్పర్ల ప్రమోషన్ల కు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలు, పెండింగ్ లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు భర్తీ, మే నెల అంతా సెలవులు ఇవ్వాలని కోరారు.లబ్ధిదారులకు ఆయిల్,కందిపప్పు క్వాలిటీ పెంచి మెస్ ఛార్జీలు పెంచాలని కోరారు. అదేవిధంగా ప్రీ స్కూల్ బలోపేతం, ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకం అమలు, ఐదేళ్ల లోపు పిల్లలందరూ అంగన్వాడి సెంటర్లో ఉండే విధంగా జీవో ఇవ్వాలని, ప్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలంటూ వినతి పత్రంలో పేర్కొన్నారు.

# విద్యుత్ షాక్ తో ఇటుకల బట్టీ కార్మికుడు మృతి

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
అనపర్తి మండలం కుతుకులూరు ఇటుకల బట్టీ లో పనిచేస్తున్న మండపేట మండలం వేములపల్లి కి చెందిన కాపా ధర్మయ్య(63) విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. శనివారం సుమారు ఉదయం నాలుగు గంటలకు జరిగిన విద్యుత్ షాక్ ఘటనపై అనపర్తి పోలీస్స్టేషన్లో ధర్మయ్య భార్య కాప బోదమ్మ ఫిర్యాదు చేశారు. తెల్లవారు జాము నాలుగు గంటలకు తన భర్త మూత్ర విసర్జనకు వెళ్లాడని కొద్దిసేపటి తర్వాత అరుపులు వినిపించాయని వెంటనే అక్కడికి పరిగెత్తుకుని వెళ్లగా లైటింగ్ అవసరాల కోసం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాన్ని చేతుతో పట్టుకోవడం వలన విద్యుత్ షాక్ తగిలినట్లు గమనించడం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. తక్షణమే ధర్మయ్య ను అనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారని ఫిర్యాదులో తెలిపింది.

# చిత్తూరు జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం

**- బర్డ్ ఫ్లూ తో వేలాది కోళ్ల మృతి...**



**భారతీయ వెలుగు చిత్తూరు ప్రతినిధి**
చిత్తూరు జిల్లా సదుం మండలంలో బర్డ్ ఫ్లూ విజృంభించింది. మండలంలోని అమ్మగారిపల్లి, కంభంవారిపల్లి, పుట్టవారిపల్లి గ్రామాల పరిధిలో ఉన్న కోళ్ల ఫారాల్లో వేలాది కోళ్లు మృతి చెందినట్లు ఎంఆర్వో ప్రమీల శుక్రవారం తెలిపారు.
మృతి చెందిన కోళ్ల నమూనాలను పరీక్షలకు పంపగా బర్డ్ ఫ్లూ ఉన్నట్లు నిర్ధారణ అయిందని కలెక్టర్ తెలిపారని ఆమె పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు.

# విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**భారతీయ వెలుగు, తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గం "లొల్ల" లో రూ.36 లక్షల వ్యయంతో నిర్మించనున్న విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. మండపేట, అనపర్తి ఎమ్మెల్యేలు, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు,నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,ఎమ్మెల్సీ సోము వీర్రాజు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమా, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు ఎస్ ఇ సి కసరత్తు

**- గ్రామాల్లో "పంచాయతీ" పోరుకు పార్టీలు సిద్ధం?**




**భారతీయ వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తుంది. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఎస్ ఈ సి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఫోటోలతో కూడిన ఓటర్ల జాబితా ఈ ఏడాది మార్చి 9 వ తేదీ లోపు సిద్ధం చేయమని ఎస్ ఈసీ స్పష్టం చేసింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై మళ్లీ చర్చ కొనసాగుతుంది. ఏప్రియలో ప్రస్తుత సర్పంచుల పదవీకాలం ముగుస్తుండటంతో గడువులోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి కొత్త పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. మార్చి 9 నాటికి అన్ని గ్రామ పంచాయతీల వారీగా తుది ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఎన్నికల కమిషన్ ఇప్పటికే జిల్లా కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అనుకున్నట్టుగా రెండు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే మళ్లీ గ్రామాల్లో రాజకీయ హీట్ ప్రారంభం కావడం ఖాయమని చర్చ సాగుతోంది. కూటమి ప్రభుత్వం లో ఉన్న పార్టీల అభ్యర్థుల పై ఎదురొడ్డి ప్రతిపక్షంలో ఉన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు పోరాడాల్సిన సమయం ఆసన్నమౌతుంది.

# అమెరికా 'మోస్ట్ డేంజరస్' లిస్టులో 89 మంది భారతీయులు

» 'వరెస్ట్ ఆఫ్ ది వరెస్ట్' జాబితాను విడుదల చేసిన అమెరికా

» 25 వేల మంది కరుడుగట్టిన నేరగాళ్లలో 89 మంది భారత సంతతి వ్యక్తులు

» నేరగాళ్ల ఫోటోలు, వివరాలతో ప్రత్యేక వెబ్సైట్ ప్రారంభం



**భారతీయ వెలుగు ప్రతినిధి న్యూఢిల్లీ**
అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా 'వరెస్ట్ ఆఫ్ ది వరెస్ట్' డబ్ల్యూవోడబ్ల్యూ పేరుతో కరుడుగట్టిన నేరగాళ్ల జాబితాను బహిర్గతం చేశారు. అమెరికా అంతర్గత భద్రతా విభాగం (డీహెచ్ఎస్) విడుదల చేసిన ఈ 25,000 మంది 'క్రిమినల్ ఏలియన్స్' డేటాబేస్లో 89 మంది భారత సంతతి వ్యక్తులు ఉండటం గమనార్హం. హత్యలు, లైంగిక దాడులు, డ్రగ్స్ స్మగ్లింగ్, భారీ ఆర్థిక మోసాలకు పాల్పడి శిక్ష అనుభవిస్తున్న వారిని ఈ జాబితాలో చేర్చారు.
అమెరికన్ల భద్రతకు ముప్పుగా మారిన ఈ 'రాక్షసులను' వీధుల నుంచి ఎలా తొలగిస్తున్నామో ప్రజలకు ప్రత్యక్షంగా చూపడానికే ఈ వెబ్సైట్ను ప్రారంభించినట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో నేరగాళ్ల పేర్లు, ఫోటోలు, వారు చేసిన నేరాలు, వారి జాతీయతను బహిరంగంగా ఉంచారు. భారతీయుల విషయానికొస్తే.. వీరిలో అత్యధికులు ఆర్థిక నేరాలు (వార్ ఫ్రాడ్, ట్యాక్స్ ఫ్రాడ్), హింసాత్మక దాడులు, లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులుగా ఉన్నారు.
ఒకవైపు అక్రమ వలసదారులను సామూహికంగా బహిష్కరించే ప్రక్రియను ట్రంప్ వేగవంతం చేస్తుండగా, ఈ జాబితా విడుదల కావడం ప్రవాస భారతీయుల్లో కలకలం రేపుతోంది. అమెరికాలో ప్రస్తుతం సుమారు 7.25 లక్షల మంది భారతీయులు అక్రమంగా నివసిస్తున్నట్లు అంచనా. కాగా, ఈ బహిష్కరణ చర్యలపై డెమొక్రాట్ల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. అయినప్పటికీ, దేశాన్ని నేరరహితంగా మార్చే వరకు ఈ 'క్లీన్-అప్' ప్రక్రియ ఆగేది లేదని ట్రంప్ యంత్రాంగం స్పష్టం చేస్తోంది.

# ఆస్ట్రేలియా బాటలో భారత్..

**- పిల్లల సోషల్ మీడియా వాడకంపై నిషేధం..?**



**భారతీయ వెలుగు ప్రతినిధి న్యూఢిల్లీ**
చిన్నారులను డిజిటల్ వ్యసనం నుంచి రక్షించేందుకు కేంద్ర శీ వారికి ప్రభుత్వం కఠిన నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోంది. సోషల్ మీడియా వినియోగానికి సంబంధించి వయో పరిమితులు విధించే అంశంపై ప్రస్తుతం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలోని సూచనలను ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని కేంద్ర ఐటీ కార్యదర్శి ఎస్. కృష్ణన్ వెల్లడించారు. ఢిల్లీలో జరిగిన ఐసీఏఎన్ఎన్ సదస్సులో ఆయన ఈ కీలక విషయాలను పంచుకున్నారు.
ముఖ్యంగా ఆస్ట్రేలియా వంటి దేశాలు ఇప్పటికే పిల్లల కోసం ప్రత్యేక వయో నిబంధనలు అమలు చేస్తున్నాయి. అదే తరహాలో భారత్లోనూ వయసు ధ్రువీకరణను తప్పనిసరి చేసే బాధ్యతను సోషల్ మీడియా సంస్థలకే అప్పగించే అవకాశం ఉంది. ఆన్లైన్ గేమింగ్ వ్యసనం, హానికరమైన కంటెంట్ వల్ల చిన్నారుల మానసిక స్థితి దెబ్బతింటోందని, ఇటీవలి ఘజియాబాద్ ఘటనలే ఇందుకు ఉదాహరణని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ఈ క్రమంలోనే ఆన్లైన్ టీచింగ్ను తగ్గించి, పిల్లలకు సులువైన విద్యా పరికరాలను అందించాలని ఆర్థిక సర్వే సిఫార్సు చేసింది. ఆంధ్రప్రదేశ్, గోవా వంటి రాష్ట్రాలు కూడా సొంతంగా వయసు నిబంధనలు తెచ్చే ఆలోచనలో ఉండటం విశేషం. చీఫ్ ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్ కూడా డిజిటల్ ప్రపంచంలో పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

# విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి

**- గ్లోబల్ పీపుల్ ఆపరేషన్స్ సీనియర్ డైరెక్టర్ అండ్ హెడ్ అరవింద్ మాథూర్**






**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 07:**
నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడం ద్వారానే కెరీర్లో అత్యుత్తమ అవకాశాలు అందిపుచ్చుకునేందుకు విద్యార్థులకు అవకాశం లభిస్తుందని గ్లోబల్ పీపుల్ ఆపరేషన్స్ సీనియర్ డైరెక్టర్ అండ్ హెడ్ ఆరవింద్ మాథూర్ అన్నారు. అవంతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో గుంతపల్లిలోని ఇంజనీరింగ్ కళాశాలలో రెండవ రోజు శనివారం జరిగిన 'టెక్ ఇగ్నేట్ - 2026' సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగు పరుచకోవాలని సూచించారు. నిత్య జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు అవసరమైన సాంకేతికతకు ఊతమిచ్చేలా విద్యా సంస్థలు పనిచేయాలని అన్నారు. ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉంటుందన్నారు. విద్యార్థులను ఉద్యోగాలకు సిద్ధమయ్యే విధంగా తీర్చిదిద్దుతున్నందుకు అవంతి విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస్ రావు గారిని ఆయన అభినందించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రాయపూర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్వి రమణ మాట్లాడుతూ ఇటువంటి టెక్నికల్ ఫెస్ట్ ల్లో పాల్గొనడం చాలా మంచిదని, తెలియని విషయాలను ఎన్నో నేర్చుకోవచ్చని వివరించారు. ఇలాంటి ఫెస్ట్ లు విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అవంతి విద్యా సంస్థల చైర్మన్ ఎం. శ్రీనివాస్ రావు, ఎంఎస్ఎంఈ హైదరాబాద్ డిప్యూటీ మేనేజర్ అబ్దుల్ ఖాదర్, ట్రిపుల్ ఐటీ డీఎం కర్నూల్ కళాశాల ప్రొఫెసర్ నాగరాజు, అవంతి కళాశాల డైరెక్టర్ వై. జయప్రద, ప్రిన్సిపాల్ పిహెచ్పీ శేషతల్పసాయి, కళాశాల ఇంచార్జీ బోసుబాబు, పీఆర్ ఓ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**- శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రధానకార్యదర్శి కాసుల వినోద్**





**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 07:**
కురవి శ్రీ వీరభద్రస్వామి ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రధానకార్యదర్శి కాసుల వినోద్ అన్నారు.మహాశివరాత్రిని పురస్కరించుకుని ఈనెల 16వ తేదీన శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో కురవి శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్న మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమ ఏర్పాట్లపై శనివారం కాచిగూడలోని సేవా సమితి కార్యాలయంలో ప్రతినిధులతో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాసుల వినోద్ మాట్లాడుతూ.. గత 8 సంవత్సరాలుగా ప్రతి ఏటా 4వేల మందికిపైగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎప్పటిలాగే ఈసారి కూడా చేపట్టనున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమ ఏర్పాట్లపై పలువురు తమ సలహాలు, సూచనలు ఈ సందర్భంగా తెలియజేశారు. జ్ఞాన సాధనకు భక్తి, వైరాగ్యం, తపస్సు, పఠనం, జపం లాంటి అనేక మార్గాలు ఉన్నాయని, వాటిల్లో సులభంగా ఫలితాన్నిచ్చేది భక్తి మార్గమని ఆయన అన్నారు. భక్తి భావం ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రతినిధులు నాలుగు రోజుల పాటు మహబూబాబాద్ జిల్లా కురవి శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవాలయం వద్ద తమ సేవలను అందించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ వీరభద్రస్వామి దేవాలయం మాజీ చైర్మన మేకల దామోదర్ రెడ్డి, శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాల ఉత్సవ కమిటీ సభ్యులు కాసుల మల్లిఖార్జున్, సీనియర్ అడ్వొకేట్స్ కొండూరు వినోద్ కుమార్, కానుగు దేవేందర్, ఎం.నగేష్. ఎం. దీపిక, చిత్తరంజన్, మించు ఆనంద్బు, ఎం.విష్ణువర్ధన్ రావు, కె.రమణ, నర్రా సాయికిరణ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పనివత్తిడి వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి

**- ఆరోగ్య శిభిరం లో ముందస్తుగా గుర్తించవచ్చు**
**- ఇంచార్జి న్యాయమూర్తి చంద్ర కిషోర్**








**భారతీయ వెలుగు: చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:7,**
ప్రతి వ్యక్తి పనివత్తిడి వల్ల ఆరోగ్య సమస్యలు తేలేత్తుతాయాన్ని, ఆరోగ్య శిభిరం లో ముందస్తుగా గుర్తించవచ్చు నని ఇంచార్జి న్యాయమూర్తి చంద్ర కిషోర్ పేర్కొన్నారు. శనివారం జిల్లా న్యాయ సేవా సంస్థ, వికారాబాద్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. ఈ ఆరోగ్య శిబిరాన్ని మెడిక్యూర్ హాస్పిటల్, వికారాబాద్ సహకారంతో నిర్వహించారు. డాక్టర్. అబినవ్, డా. లలిత ఆధ్వర్యంలో వైద్య బృందం అడ్వకేట్లు, కోర్టు సిబ్బంది, లిటిగెంట్ ప్రజలకు సాధారణ వైద్య పరీక్షలు చేసి, ఆరోగ్య సూచనలు అందించారు.ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇన్చార్జ్ న్యాయమూర్తి చి. చంద్ర కిషోర్ మాట్లాడుతూ రోజువారీ జీవితంలో ఉన్న పనిభారం, ఒత్తిడి వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, ఇలాంటి ఆరోగ్య శిబిరాలు వ్యాధులను ముందుగానే గుర్తించడానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ శిబిరాన్ని నిర్వహించిన మెడిక్యూర్ హాస్పిటల్ వైద్యులకు ఆయన అభినందనలు తెలిపారు. జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఎం. వెంకటేశర్లు న్యాయ సేవా సంస్థ విధులు బాధ్యతలను వివరించి, న్యాయ సిబ్బంది, అడ్వకేట్లు, లిటిగెంట్ ప్రజలందరికీ సహాయం చేయడం సంస్థ ముఖ్య ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జీలు శ్రీమతి శాంతిలత, శ్రీమతి వైష్ణవి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. బస్వరాజ్, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ టి. వెంకటేశ్ ఇతర అడ్వకేట్లు పాల్గొన్నారు.

భారతీయ వెలుగు

ఆదివారం ఫిబ్రవరి 8, 2026

# చైర్మెన్ల జోరు... అక్రమ నిర్మాణాల హోరు



- సర్కిల్-లో నిర్మాణదారులకు చైన్మెన్ల భరోసా
- ఉన్నతాధికారులు రాకుండా
- చూసుకుంటామంటూ అభయం
- ప్రాంతాల వారీగా రేట్లు ఫిక్స్ చేసి దండుకుంటున్న వైనం
- జోనల్, సర్కిల్ అధికారులు రా రంటూ హామీ..!
- చేష్టలుడిగి చూస్తున్న అధికారులు
- హైడ్రా అధికారులు పట్టించుకోండి సార్



















**భారతీయ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి:** శేరిలింగంపల్లి సర్కిల్ 49 జిహెచ్ఎంసి అధికారులు చెప్పేది ఒకటి చేసేది మరోటిలా కనిపిస్తుంది. ఏ కాలనీలో చూసిన విచ్చలవిడిగా అక్రమ భవంతులు వెలుస్తున్నాయి శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని రాఘువేంద్ర కాలనీ, రాజరాజేశ్వరి కాలనీ, శ్రీరాంనగర్ , నల్లగండ్ల హుడ. తదితర ప్రాంతాల్లో కొన్ని చోట్ల అనుమతులు తీసుకుంటున్న వారికి సైతం మార్టిగేజ్ ఎందుకు మేము ఉన్నాము కదా అంటూ భరోసా కల్పిస్తూ, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. గత సంవత్సర కాలం నుండి అక్రమంగా వెలసిన నిర్మాణాలు ప్రతీ: ప్రాంతంలో ఉన్నా, పలు చోట్ల అనుమతులు రాకపోవడం వంటి కారణాలు చైన్మెన్లకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. కొన్నిచోట్ల కేవలం 100 నుండి 150 గజాల్లో అంతస్తులకు అంతస్తులు నిర్మిస్తున్నా, కొన్ని ఆక్రమ కట్టడాల్లో ఏకంగా ఉన్నతాధికారుల పేర్లను ఉపయో గిస్తూ దండుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్త న్నాయి. సర్కిల్ పరిధిలో ఇటీవల అక్రమ నిర్మాణం జోరుగా సాగుతుండటంతో బేజారైన అధికారులు చైన్ మెన్ల విషయంలో చర్యలు తీసుకొని బదిలీలు చేశారు. వచ్చిన కొత్త చైర్మన్లు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నారు అనుకుంటే పొరపాటే .

వారిని మించిన విధంగా అక్రమాలకు బిల్డర్లతో కుమ్మక్కై అందిన కాడికి దండుకుంటున్నారని బహిరంగంగానే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఆగడాలను అరికట్టేది ఎవరు ఏ చైన్మెన్. వచ్చిన ఇంతేనా....

### టీపీవో ఆధ్వర్యంలో ...కాటుదేలిన చైన్మెన్

శేరిలింగంపల్లి సర్కిల్ లో పనిచేసి ఇటీవల టీపీవో ఆధ్వర్యంలో చైన్ మెన్లు అక్రమ కట్టడాలు, అక్రమ వసూళ్ల విషయంలో మంచి శిక్షణ పొందారని సర్కిల్ సిబ్బందే ఆరోపిస్తున్నారు. భవన యాజమానుల వద్ద ఏకంగా టీపీవో, చైన్మెంలు కలిసి సెటిల్మెంట్లు చేయడంతో చైన్మెన్లకు మరింత ప్రోత్సాహం ఇచ్చినట్లయిందని ఆరోపిస్తున్నారు. దీంతో చైన్ మెన్లే పలుచోట్ల సెటిల్మెంట్ కు దిగుతున్నారని వారు పేర్కొంటున్నారు. అక్రమ నిర్మాణం మొదటి దశలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పనులు ఆపి తరువాత కాలంలో ఏకంగా సేటిట్మెంట్లకు తెర తీస్తున్నారని తెలుస్తోంది. రాజరాజేశ్వరి నగర్, రాఘవేంద్ర కాలనీ, శ్రీరాం నగర్ నల్లగండ్ల హుడ తదితర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు పోటాపోటీగా సాగుతున్నాయి. గతంలో ఇక్కడ పని చేసిన టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి ఆధ్వర్యంలో స్థానికంగా పలు అక్రమ నిర్మాణాలు వెలువడం ప్రస్తుతం సైతం అదే స్పీడుతో వెలుస్తుండటం చైన్ మెన్ల పనితీరుకు నిదర్శనమని తెలుస్తోంది.

ఎవరైనా వస్తే ఉన్నతాధికారుల పేర్లు చెప్పండి.

అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న చైన్మే న్లు ఏకంగా నిర్మాణదారులకు జోనల్ స్థాయి అధికారుల పేర్లను తెలపాలని సూచిస్తున్నట్లు తెలిసింది. సరికిల్ కు సంబంధించిన సిబ్బంది వచ్చి అడిగితే జోనల్ అధికారుల పేర్లు చెప్పాలని, జోనల్ సిబ్బంది వస్తే సర్కిల్ అధికారుల పేర్లు చెప్పాలని నిర్మాణ దారులకు సలహాలు సైతం ఇస్తున్నారు. ఇటీవల కొన్ని నిర్మాణాల వద్దకు వెళ్లి అక్రమ కట్టణాల విషయమై ప్రశ్నిస్తే ఏకంగా జోనల్ లో ఉన్నతస్థాయి అధికారి సహకారం ఉన్నట్లు ఏకంగా సర్కిల్ బాస్ కు చెప్పినట్లు తెలిసింది. ఈ విషయాన్ని సర్కిల్ అధికారి జోనల్ అధికారి దృష్టికి తీసుకురాగా తన ప్రమేయం లేదని పేర్కొన్నట్లు సమాచారం. కొన్నిచోట్ల చైన్మెన్లు వ్యవహరిస్తున్న తీరుతో అధికారులు సైతం తలలు పట్టుకుంటున్నారు

తమ పేర్లుతో చెప్పి నిర్మాణ స్థలంలో ఏకంగా అక్రమ నిర్మాణం చేపట్టారు. పలుమార్లు నిర్మాణాలు నిలిపి వేసినా చివరకు వారు చెపిన విదంగా పూర్తయ్యే భవన నిర్మాణం సాగుతోంది. సదరు భవన నిర్మాణ తీరు ప్రతి టౌన్ ప్లానింగ్ అధికారితో పాటు, స్థానికులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.అక్రమ కట్ట డాలను ప్రోత్సహిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని వారు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో కొన్నిచోట్ల ఉన్నతాధికారుల పేర్లు చెప్పడం సైతం అధికారులను ఖంగుతినిపించింది.గతంలో పనిచేసి, ఇటీవల వచ్చిన సెక్షన్ అధికారి కొన్ని ముఖ్యప్రాంతాల్లో భారీగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించారు. పలుచోట్ల ఏకంగా 5 ఫ్లోర్లు సైతం నిర్మాణం చేసుకున్న భవన యాజమానులు, మిగతా పనులు పూర్తి చేసుకుంటున్న తరుణంలో, ఎవరైనా ప్రశ్నిస్తే తాము టీపీవోకు లక్షలది రూపాయలు చెల్లించామంటున్నారు. ఎలాంటి ప్రమేయం లేని అధికారుల పేర్లను సైతం తెలిపిన విషయం. సదరు అధికారులకు తెలియడంతో ఆశ్చర్యానికి గురవడం వారి వంతవుతోంది. కొండాపూర్ ప్రాంతంలో ఏకంగా జోనర్ ఉన్నతాధికారి పేరు రావడంతో ఏకంగా అధికారి గుడ్లప్పగించి చూసే పరిస్థితి నెలకొంది. అక్రమ కబ్జాదాలను ప్రోత్సహించిన తీరు ప్రస్తుతం పని చేస్తున్న అధికారులకు తలనొప్పిగా తయారైంది. ఇటీవల కొన్నిచోట్లగత టీపీవో చేసిన వ్యవహారాల తీరుతో గతంలో జరిగిన అక్రమ నిర్మాణాలపై విజిలెన్సు సమాచారం ఇవ్వడానికి అధికారులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

### ▪ చెప్పిందే కావాలి... లేదంటే...??

శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో అక్రమ కట్టణాల నిర్మాణాలకు స్థానిక చైన్ మెన్లు పరోక్షంగా కారకు లవుతు న్నారు... వారి ప్రోత్సాహంతోనే అక్రమ నిర్మాణాలు సాగు తున్నాయన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి... కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ నిర్మాణాల విషయంలో కఠినం గా వ్యవహరించాలని నిర్ణయించి నప్పటికీ, శేరిలింగం పల్లిలో మాత్రం అది అమలు కావడం లేదు... చైన్మెన్లు ప్రభుత్వానికి సవాల్ విసిరే స్థాయిలో ఆక్రమ నిర్మాణాలు సాగుతున్నా అధికారులు చేష్ట లుడిగి చూస్తున్నారన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి...

మాని తాము చెప్పిందే చేయాలే.. లేదంటే ఉన్నతాధికారుల పేరుతో దబాయింపునకు దిగుతున్నారని కొందరు భవన యజ మానులు ఆరోపిస్తున్నారు. తాము రెండు అంతస్తులకు అనుమతులు పొంది, కేవలం 1 అంతస్తు అధనంగా వేసినా లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని వారు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. నివాస ప్రాంతంలో సైతం అక్రమ వసూళ్లకు పాల్పడుతు న్నారని వారు ఆరోపిస్తున్నారు. అంజయ్య నగర్, శ్రీరాం నగర్ మెయిన్రోడ్డులో వాణిజ్య పరంగా అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. వాటిని అడ్డుపెట్టుకుని చైన్ మెన్ లా డిమాండ్ ఉండటంతో, ఇదే అదునుగా తమ స్పీడును మరింత పెంచారు.

### ▪ చర్యలకు సిద్ధం...

సర్కిల్ పరిధిలో ఆక్రమ కట్టడాలు విపరీతంగా వెయిస్తుండటంతో పలుమార్లు హెచ్చరించినా ప్రయోజనం లేకపో వడంతో అధికారులు చైన్మెన్లకు గతంలో పలు మెమోలు సైతం జారీ చేశారు. ఇటీవల వ్యవహారం మరింత పెరగడంతో ఏకంగా బదలీ పై వచ్చిన చైన్మెంలు అదే స్థాయిలో వసూలు చేయడానికి సిద్ధమైనట్లు తెలుస్తో ఇది ఏకంగా తమ పేర్లను సైతం వాడుకుంటూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడం సరికాదని అధికారులు మధన పడుతున్నట్లు తెలుస్తోంది.

ఈ భవనం ? అంతస్తులకు అనుమతి పొంది. కట్టారనుకుంటే పప్పులో కాలేసినట్లే. కేవలం రెండు అంతస్తులకు అనుమతులు పొంది. 5 అంతస్తులను దర్జాగా నిర్మించిన ఈ భవనం రాఘవేంద్ర కాలనీ , శ్రీరామ్నగర్, సుదర్శన్ నగర్, నల్లగండ్ల లోని రోడ్డుపై ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా కొనసాగుతున్ననిర్మాణమిది..

శ్రీరామ్నగర్ కాలనీలో 100 ఫీట్ల రోడ్డు నల్లగండ్ల రవీందర్ రెడ్డి ఫంక్షన్ హాల్ పక్క రోడ్ లో తెల్లాపూర్ పోయే రోడ్డు లోనే ఓ భవనం విద్యుత్తు 33 కెవి లైను ప్రమాదకరంగా ఉంది అటు విద్యుత్ అధికారులు కానీ జిహెచ్ఎంసి అధికారులు కానీ పట్టించుకోకపోవడంతో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటావని స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. కనీసం హైడ్రా అధికారులన్న ఈ నిర్మాణంపై పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమంగా బహుళ అంతస్తులు నిర్మాణం ఎలాంటి సెట్ బ్యాక్ చేపట్టకుండా చేపడుతున్న నిర్మాణం.. గతంలో తూతూమంత్రంగా కూల్చివేశారు. తిరిగి నిర్మాణం జోరుగా సాగుతుంది. దీనికి కారణం ఎవరు.?

అక్రమంగా రాఘవేంద్ర కాలనీలో వెలుస్తున్న నిర్మాణం... మొదటిదశలో కట్టడి చేయాల్సిన అధికారులు వారం రోజుల క్రితం పనులను నిలిపివేశారు. అయినప్పటికీ పనులు కొనసాగుతున్నాయి...

పాత భవనంలో వాణిజ్య వ్యాపారాలు కొనసాగుతున్నాయి. పార్కింగ్ సౌకర్యం లేదు.. రోడ్డుపై ఉసుక, కంకర, స్టీలు, ఇటుక , వంటి సరకు వేయడం తో భవనం ద్వారా ఇబ్బందులు నిద్రపోతున్నాయి... అయినా అధనంగా అంతస్తు నిర్మాణం సాగుతోంది.. అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదు కాలనీల వాసులు ధ్వజమెత్తుతున్నారు.




## మంత్రి హజారుద్దీన్ తో కలిసి గజ్వేల్, తూప్రాన్ మున్సిపాలిటీలలో బండి రమేష్ ఎన్నికల ప్రచారం...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గం లోని గజ్వేల్ మున్సిపాలిటీ, తూప్రాన్ మున్సిపాలిటీ అభ్యర్థుల విజయానికి తెలంగాణ రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తో కలిసి టీపీసీసీ ఉపాధ్యక్షులు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ తుంకుంట నర్సారెడ్డి జిల్లా అధ్యక్షులు తూముకుంట ఆంక్షా రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపాలిటీ లోని 16 వార్డుల అభ్యర్థులను గెలిపించి మున్సిపల్ చైర్మన్ ను కైవసం చేసుకొని ముఖ్యమంత్రికి బహుమతిగా ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గోపిశెట్టి దినేష్ కుమార్, గంట శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిని ఆదుకొని ఆశ్రమానికి తరలించిన కూకట్పల్లి సర్కిల్ అధికారులు...

– కమ్యూనిటీ ఆర్గనైజర్ వి ఆర్ కె పాపన్న గౌడ్ ను అభినందించిన స్థానికులు...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కూకట్పల్లి పరిధిలో దీన్ దయాల్ నగర్ బస్తీలో గత ఐదు సంవత్సరాలుగా రహిమబి(60) ఈమె ఒక నిరాశ్రయురాలు ఆరోగ్యం మంచిగా ఉన్నన్ని రోజులు కాయ కష్టం చేసుకుని ఇదే బస్తీలో ఒక ఇంట్లో అద్దె చెల్లించుకుంటూ జీవనం కొనసాగిస్తుండేది. గత ఐదు సంవత్సరముల కింద పూర్తిగా ఆరోగ్యం క్షీణించడం వలన ఆమె ఇంట్లోనే ఉండడం జరిగింది. సరైన ఆదాయం లేక దీంతో అద్దె డబ్బులు చెల్లిస్తా లేదని ఇంట్లో నుంచి వెళ్లగొట్టారు. దిక్కుతోచని స్థితిలో అదే బస్తీలో రోడ్లపైనే నిద్రిస్తూ అక్కడి స్థానిక ప్రజలు పెట్టింది తింటూ అత్యంత దుర్భరమైన జీవితాన్ని గడుపుతుంది. బస్తి వారు చెప్పిన దాని ప్రకారం వర్షానికి ఎండకు రోడ్డుపైనే పడుకునేది. బస్తీ వారు ఈమె దీన పరిస్థితిని చూడలేకపోతున్నాం అని తీసుకెళ్లి ఏదైనా ఆశ్రమంలో పెట్టండని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో కూకట్పల్లి సర్కిల్ కమ్యూనిటీ ఆర్గనైజర్ పాపన్న గౌడ్ పరిస్థితి కూకట్పల్లిలో గల అమర ఫౌండేషన్ వారి దృష్టికి తీసుకు వేల్లగా వారు వృద్ధురాలిని అమర ఫౌండేషన్ ఆశ్రమంలో చేరుకున్నారు దీంతో అధికారి చేసిన పనికి స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



## అల్విన్ కాలనీ డివిజన్ సమస్యలపై కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ పాదయాత్ర...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని అల్విన్ కాలనీ ఫేస్ 2, చక్రదారి నగర్, కాకతీయ కాలనీ, వెంకటపాపయ్య నగర్, కేటీఆర్ కాలనీ, జయశంకర్ కాలనీ, పీజేఆర్ నగర్ ఫేస్ 1, మరియు పీజేఆర్ నగర్ ఫేస్ 2, వెల్ విషర్ కాలనీలలోని పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనుల పై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎమ్.సి అధికారులు కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పాదయాత్ర చేస్తూ పర్యటించిన కాలనీలలో కొంతమేర డ్రైనేజీ, సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాంక్షన్ చేయించి అతి త్వరలో నిర్మాణ పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారు. కాలనీలలో కొన్నిచోట్ల డామేజ్ అయిన మన్ హోల్ మూతలను వెంటనే మర్చి కొత్తవి అమర్చాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. కాలనీలలో స్ట్రీట్ లైట్స్, డ్రైనేజీ ఓవర్ ఫ్లో, పారిశుధ్యనికి సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు కార్పొరేటర్ కి వివరించగా కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీ వాసులు తెలియచేసిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జి.ఎచ్.ఎమ్.సి అధికారులు ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, నాగరాణి, ఎంటమాలజీ సూపర్వైజర్ డి.నరసింహులు, వాటర్ వర్క్స్ సూపర్వైజర్లు శ్రీనివాస్ శివ, స్ట్రీట్ లైట్స్ సూపర్వైజర్ నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం ఫిబ్రవరి 8, 2026

# ఇస్నాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం....

**– టీపీసీసీ అధికార ప్రతినిధి, ఇస్నాపూర్ మున్సిపాలిటీ కో ఆర్డినేటర్ డా. సత్యం శ్రీరంగం."**



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
అధికారంలో ఉన్న ఇందిరమ్మ రాజ్యానికే ప్రజలు మద్దతు ఇవ్వాలని టీపీసీసీ అధికార ప్రతినిధి, ఇస్నాపూర్ మున్సిపాలిటీ కో ఆర్డినేటర్ డా. సత్యం శ్రీరంగం పిలుపునిచ్చారు.
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో టీపీసీసీ అధికార ప్రతినిధి, ఇస్నాపూర్ మున్సిపాలిటీ కో ఆర్డినేటర్ డా. సత్యం శ్రీరంగం పాశమైలారంలో ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని అనంతరం 19వ వార్డు అభ్యర్థి లచ్చగౌని సరిత సుధాకర్ గౌడ్, 20వ వార్డు అభ్యర్థి జ్యోతి లక్ష్మారెడ్డి లకు మద్దతుగా పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రతి ఇంటికీ సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని, గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్లలోపు గృహాలకు ఉచిత విద్యుత్, అర్హులైన రైతులకు రూ. 2లక్షలలోపు రుణమాఫీ, కొత్త రేషన్ కార్డులు, రూ. 500 లకే వంట గ్యాస్ వంటి సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగింది అన్నారు. ముఖ్యంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్, భవాని గౌడ్, టి. శ్రీనివాస రెడ్డి, మోతే రాములు, శంకర్, సిహెచ్ రాములు, ఈశ్వర్, కృష్ణ రాజపుత్, గోవింద్, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికలు పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఏజెంట్ల సమీక్ష సమావేశం...

**– కార్యక్రమంలో పాల్గొన్న ఎన్నికల ఇన్చార్జ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...**





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు 18 వార్డుకు సంబంధించిన పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఏజెంట్లతో సమీక్ష సమావేశం చేవెళ్ల మున్సిపాలిటీ బీజేపీ ఎన్నికల ఇంచార్జ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం జరిగింది.
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజస్థాన్ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి, బీడీఏ మాజీ చైర్మన్ వాలి హాజరై పోలింగ్ రోజు పాటించాల్సిన విధివిధానాలు, బూత్ స్థాయిలో నిర్వహించాల్సిన బాధ్యతలు, ఓటర్లను సమర్థవంతంగా పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చే విధానాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.
అనంతరం వారు మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రజలకు పారదర్శక పాలన అందిస్తోందని, మున్సిపల్ స్థాయిలో కూడా ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపగల ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని అన్నారు. ప్రతి పోలింగ్ బూత్‌లో పార్టీ బలంగా ఉందని, ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పనిచేస్తే చేవెళ్ల మున్సిపాలిటీలో బీజేపీ విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. పోలింగ్ రోజున ఏజెంట్లు అప్రమత్తంగా ఉండి, ఒక్క ఓటు కూడా వృథా కాకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికల సహ ఇంచార్జ్ చంద్ర శేఖర్, మాజీ సర్పంచ్ వెంకట రమణ రెడ్డి, యువ నాయకులు వైభవ్ రెడ్డి స్థానిక బీజేపీ నాయకులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఏజెంట్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 9వ డివిజన్ లో బీజేపీ ప్రచారం

**– ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థిస్తున్న బండారి గాయత్రి దేవి**



**భారతీయ వెలుగు,కరీంనగర్, ఫిబ్రవరి 07:**
నగరంలోని 9వ డివిజన్ లో బీజేపీ అభ్యర్థి బండారి గాయత్రి దేవి ప్రచారం విస్తృతంగా సాగుతోంది. ఇంటింటికి వెళ్లి తనకు ఓటు వేయాలంటూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలో ప్రచారం చేశారు. తనను గెలిపిస్తే డివిజన్ లోని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నగరపాలక సంస్థలో బీజేపీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. కేంద్రం స్మార్ట్ సిటీ గా నగరాన్ని ఎంపిక చేస్తేనే అభివృద్ధి సాధ్యపడిందని, బీజేపీతోనే కరీంనగర్ రూపురేఖలు మారుతాయన్నారు.

# ఘనంగా రజకుల బల్లల పండగ



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
అనపర్తి మండలం మహేంద్రవాడ వేణుగోపాల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బల్లల పండగ నిర్వహించారు. తమ వృత్తికి గౌరవం ఇస్తూ బట్టలు ఉతికే బల్లలకు,నమ్మక దైవానికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడమే రజకుల బల్లల పండగ. ముఖ్యంగా బల్లల పండగ సంక్రాంతి తర్వాత వచ్చే మాఘ మాసంలో అత్యంత భక్తి శ్రద్ధలతో డప్పు వాయిద్యాల మధ్య నిర్వహిస్తారు.కాగా శనివారం మహేంద్రవాడ లో తీన్మార్, డప్పు వాయిద్యాలు, వేషధారణలతో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో స్వామివారిని శిరస్సుపై ధరించి గ్రామం పురవీధుల్లో ఊరేగించారు.

# జేఎన్టీయూసీ స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టా అంటుకున్న కరుణ రెడ్డి...




**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం, కట్కూర్ గ్రామ వాసి, కూకట్ పల్లిలోని జేఎన్టీయూసీలో కెమిస్ట్రీ లో పరిశోధన చేసిన కరుణారెడ్డి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. జయంతియూలో శనివారం జరిగిన 14 వ స్నాతకోత్సవం లో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆమె పిహెచ్డి పట్టా అందుకున్నారు.“డిజైన్ సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఇండోల్, తైలోపి రీడియన్ బేస్డ్ హీటేరుసైక్లిక్ కాంపౌండ్స్ అండ్ దేర్ బయోలాజికల్ స్టడీస్ అనే అంశంపై ప్రొఫెసర్ చిట్టిరెడ్డి వెంకటరమణ రెడ్డి పర్యవేక్షణలో కరుణారెడ్డి పీహెచ్డీ పూర్తి చేసింది. గతంలో కరుణ రెడ్డి యూనివర్సిటీ క్యాంపస్ లో ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ చదివి యూనివర్సిటీ టాపర్ గా నిలిచి 7 వ స్నాతకోత్సవంలో గోల్డ్ మెడల్ తీసుకుంది. యూనివర్సిటీ టాపర్ అయినందున భారత ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకమైన ఇన్స్పైర్ ఫాలోషిప్ అవార్డు కోసం సెలెక్ట్ చేశారు.డిటిఎస్ ఫెలోషిప్ తో ఐదు సంవత్సరాల పాటు కెమిస్ట్రీ లో పరిశోధన చేశారు. కరుణ రెడ్డి భర్త రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, జేఎన్టీయూ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డా శాడగొండ కరుణాకర్ రెడ్డి కూడా మ్యాథమెటిక్స్ లో పిహెచ్డి పూర్తి చేసి 2014 సం.లోనే 5 వ స్నానకోత్సవం లో ఇదే యూనివర్సిటీ నుండి పట్టా తీసుకున్నారు. భార్య భర్తలు ఇద్దరు ఒకటే యూనివర్సిటీ నుండి పట్టాలు తీసుకోవడం విశేషం.కరుణ రెడ్డికి డాక్టరేట్ రావటం పై యూనివర్సిటీ ఉన్నతాధికారులు, డిపార్ట్మెంట్ ఆచార్యులు ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, వివిధ విద్యార్థి సంఘాలు,మిత్రబృందం, హర్షం వ్యక్తం చేశారు.

# గాంధీనగర్ సాయి లత మోడల్ స్కూల్ లో ఉచిత వైద్య శిబిరం...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
షాపూర్ నగర్ లోని సంజయ్ గాంధీ నగర్ లోని సాయి లత మోడల్ స్కూల్ లో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిభిరానికి విశేష స్పందన లభించింది. సూరారం లోని మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యుల సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత శిబిరాన్ని నిర్వహించారు. జనరల్, గుండె, కంటి, దంత, స్త్రీ వైద్య నిపుణులతో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలను చేశారు. వైద్య పరీక్షలు చేసిన అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఆపరేషన్లు చేపడతామని వైద్య నిపుణులు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలకు విశేష స్పందన రావడం సంతోషంగా ఉందని లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు బిర్రు ఆంజనేయులు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలలో పాము ఎప్పుడు ముందుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సాయి లతా మోడల్ పాఠశాల కరస్పాండెంట్ అర్చన, ప్రిన్సిపాల్, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ దయాకర్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు సిహెచ్ నరసింహులు గౌడ్, భాష, సంజయ్ గాంధీనగర్ బస్తీ నాయకులు లక్ష్మీనారాయణ, రాజలింగం, భద్రప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మాధవరం కాలనీ శ్రీ నాగార్జున విద్యాలయశీలో ఘనంగా గ్రీన్ డే వేడుకలు...




**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్లో గల శ్రీ నాగార్జున విద్యాలయం లో శనివారం గ్రీన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఆకుపచ్చ రంగు దుస్తుల్లో పాఠశాలలో కనిపించి కనువిందు చేశారు. గ్రీన్ డే సందర్భంగా పాఠశాలలో మ్యాజిక్ షో నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ జె. కమలాకర్ రావు, పాఠశాల ప్రిన్సిపాల్ జే. అనురాధ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలలపై పేచీ లేదు

**– ఎన్నికల ప్రచారంలో సిఎం ఫడ్నవీస్**

గోదావరి జలాల విషయంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఎలాంటి గొడవలు లేవని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాగజ్‌నగర్ లో జరిగిన సభలో పాల్గొన్న ఫడ్నవీస్.. గోదావరి జలాలను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా.. మేం నీళ్లు ఇవ్వడం వల్లే తెలంగాణ సస్యశ్యామలంగా ఉంది. మాకు నష్టం జరిగినా నీళ్లు ఇస్తున్నామన్నారు. అందరూ బాగుండాలనే సంకల్పంతో బీజేపీ ముందుకు సాగుతోంది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. ప్రధానిమోదీ పాలనలో పట్టణాల అభివృద్ధికి కేంద్రం నేరుగా నిధులు మంజూరు చేస్తోందన్నారు ఫడ్నవీస్. స్మార్ట్, అమృత్ పథకాలతో పట్టణాలను అభివృద్ధి చేస్తోందన్నారు.పట్టణాల్లో రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి ప్రధాని అధికంగా నిధులు ఇస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు మహారాష్ట్ర సీఎం.తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ధనిక రాష్ట్రంగా ఉంది.. ఇప్పుడు అప్పుల పాలయ్యింది.. బీఆర్ ఎస్,కాంగ్రెస్ లు తెలంగాణను అప్పుల పాలు చేశాయన్నారు. పైసా లేకుండా రాష్ట్రాన్నిఎలా అభివృద్ధి చేస్తారంటూ ప్రశ్నించారు. రాష్ట్ర ఖజానాను లూటీ చేసి అవినీతిపాలనతో అప్పుల్లోకి నెట్టారని విమర్శించారు. ఎన్నో కలలతో ఏర్పాటైన తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఔటర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి..మరికొందరికి గాయాలు

ఔటర్ రింగ్రోడ్డుపై జరిగిన ఘోర ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు.
పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధి పోచారం ఔటర్ రింగ్ రోడ్డుపై ఈ రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మౌనిక(36), నవీన్ (30) అక్కడికక్కడే మృతిచెందగా.. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో హరిప్రసాద్, హర్ష, అమృత, సుశ్రుతకు తీవ్రంగా గాయాలయ్యాయి. వీరంతా బౌరంపేట సింహపురి కాలనీవాసులుగా గుర్తించారు. వాహనదారులు, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు పోలీసులు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. క్షతగాత్రులను పటాన్ చెరులోని ఓ హాస్పిటల్‌కి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# పుత్తూరులో తీవ్ర విషాదం

**– ఇద్దరు కూతుళ్లతో కలిసి తల్లి ఆత్మహత్య**

పుత్తూరులో తీవ్ర విషాదం నెలకొంది. ఓ తల్లి తన ఇద్దరు కూతుళ్లతో కలిసి బలవన్మరణానికి పాల్పడటం అందరినీ కలచివేసింది. స్థానికంగా నివాసం ఉంటున్న శివ, పద్మ దంపతులకు తేజశ్రీ (7), లాస్య (5) అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శ్రీసిటీ ప్రాంతంలో పద్మ భర్త శివ ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. శనివారం పద్మ తన ఇద్దరు కుమార్తెలతో కలిసి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలిసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబకలహాలు లేదా ఆర్థిక ఇబ్బందులే ఈ దారుణానికి కారణమని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.

# ట్రాఫిక్ మార్షల్స్ కు రూ1 లక్ష ప్రమాద బీమా

**– సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్**

ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ భద్రతకు పెద్దపీట వేస్తూ సైబరాబాద్ పోలీసులు పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ అందరికీ రూ 1 లక్ష ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., ప్రకటించారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) ఆధ్వర్యంలో, స్కోర్ 10 సంస్థ ఆర్థిక సహకారంతో ఇన్సూరెన్స్/బీమా సౌకర్యం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. సైబరాబాద్ ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రాఫిక్ మార్షల్స్ కు ఇన్సూరెన్స్ కార్డులను సీపీ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనల అమలులో ట్రాఫిక్ మార్షల్స్ పోలీసులతో సమానంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా వారికి చట్టబద్ధమైన అధికారాలు, అధికారిక గుర్తింపు కల్పించామన్నారు. ట్రాఫిక్ లో విధులు నిర్వర్తిస్తున్న మార్షల్స్కు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆర్థిక భరోసా కల్పించాలానే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. బీమాతో పాటు మార్షల్స్ కు ప్రాథమిక చట్టపరమైన అంశాలు, ‘నో హాంకింగ్‘ వంటి అంశాలపై శిక్షణ నిర్వహిస్తామన్నారు.

# తూప్రాన్ మున్సిపాలిటీలో టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ ప్రచారం...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా తూప్రాన్ మున్సిపాలిటీకి అబ్జర్వర్ గా టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ విచ్చేసి మున్సిపాలిటీలోని 12, 13, 14, 15 వార్డులకు అభ్యర్థులుగా ఉన్న స్వప్న, రాధికా శ్రీనివాస్, సబితా నగేష్, అన్నపూర్ణ తదితర అభ్యర్థుల విజయానికి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి తూప్రాన్ మున్సిపాలిటీ కైవసం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, ఘంటా శ్రీనివాస్ గౌడ్, స్థానిక నాయకులు ఎలక్షన్ రెడ్డి నందాల శ్రీనివాస్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహావిష్కరణ చేసుకుందాం..

- మహనీయుని బాటలో పయనిద్దాం..
- కమిటీ అధ్యక్షులు గడ్డం శరత్ పిలుపు.

**భారతీయ వెలుగు ప్రతినిధి వరంగల్**

తెలంగాణ జంక్షన్ చింతల్ బ్రిడ్జి నర్సంపేట రోడ్ వరంగల్ కూడలిలో మహాత్మా జ్యోతి భా పూలే విగ్రహ ప్రతిష్టాపన విగ్రహ నిర్మాణంలో లేబర్ కాలనీ, కీర్తి నగర్, చింతల్ బ్రిడ్జి ప్రజలు, రాజకీయ పార్టీలకు, కులమతాలకు అతీతంగా భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తూ కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగిందని,పూలే విగ్రహ కమిటీ ఉపాధ్యక్షులు పోగుల కన్నయ్య ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగిందన్నారు,, కార్యక్రమంలో పూలే విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు గడ్డం శరత్



మాట్లాడుతూ...
మొట్ట మొదటగా తెలంగాణా జంక్షన్ లో మహాత్మా జ్యోతిభా పూలే విగ్రహాన్ని ప్రతిష్టించుటకు ప్రత్తిపాదించి విగ్రహాన్ని అందించిన ప్రొ, చింతం ప్రవీణ్ కుమార్ గారికి,ప్రజాప్రతినిధులకు, పెద్దలకు , విద్యావంతులు, సామాజిక కార్యకర్తలకు , అన్ని వర్గాల ప్రజలకు ప్రత్యేక ఉద్యమభి వందనాలు తెలియజేస్తూ...



మన దేశంలో అస్పృశ్యతను కుల అణిచివేతలను కుల పీడనలను తీవ్రంగా వ్యతిరేకించి సామాజిక న్యాయ సిద్ధాంతాన్ని మొదటగా ప్రతిపాదించిన మహనీయుడు జ్యోతిభా పూలే! పురాణాలలోని నాయకులలో త్యాగశీలి బలి చక్రవర్తిని తన ఆదర్శమూర్తిగా భావించినవాడు. పురాణాల్లో .తన భార్యకు చదువు నేర్పించి ఆమె చేత బాలిక పాఠశాలలను పెట్టించిన వాడు ఆమెకు అండగా ఉండి ప్రోత్సాహపరిచినవాడు. మోసగించ బడిన ఒక బ్రాహ్మణ స్త్రీకి తమ ఇంట్లో రక్షణ ఇచ్చి పురుడు పోయించి ఆ బిడ్డను తమ కొడుకుగా యశ్వంత్ అని పేరు పెట్టి పెంచి పెద్ద చేసిన వారు. తనను చంపటానికి వచ్చిన అగ్రవర్ణాలు పంపిన బడుగు వర్గాల నిరుపేద గుండాలకు ఆకలి తీర్చి, తన బోధనలతో అంగులీ మాలుడిని బుద్ధుడు సన్మార్గుడిగా మార్చినట్లు మార్చి తన అనుచరులుగా చేసుకున్న మహనీయుడు. అంబేద్కర్ తన ప్రాణ సమాన ముగ్గురు గురువులలో ఒకడిగా ప్రకటించిన వాడు. వేలాది ప్రజల మధ్య బొంబాయి మహా నగరములో ప్రజల చేత "మహాత్మ" అని బిరుదు పొందిన భారత దేశ మొదటి మహాత్ముడు.మహనీయుడు గౌతమ బుద్ధుని తర్వాత ఆధునిక గౌతమ బుద్ధుడు అనదగిన వ్యక్తి. మహాత్మ జ్యోతిబాపూలే!

అందుకని ఆ మహనీయుని విగ్రహ ఏర్పాటుకు సమస్త ప్రజలు చేయూతనందించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమం లో పూలె విగ్రహ ప్రతిష్టాపన కమిటీ గౌరవ అధ్యక్షులు సోమా రామూర్తి,ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల భారత్,ధర్మపురి రామారావు,కంజర్ల జాకబ్ ,ఈసంపెల్లి ప్రభాకర్, యాదగిరి ప్రసాద్,రౌతు శ్రీనివాస్, కేడెల ప్రసాద్,బందెల సదన్న, గురుమిళ్ల రాజు,తెలంగాణ కొమురన్న,మిట్టపెల్లి శంకర్అన్న, మోహన్ అన్న, పోతరాజు ఆనంద్, తగరపు వేణు,ఆకేనపెల్లి కృష్ణ, పోలేపాక భాస్కర్, గడ్డం సరిత, సింగారపు పప్పి, ఐత సురేష్, ం. లాజర్, పసుల శ్రీనివాస్, అప్పని వెంకన్న, పాకాలపాటి జోసెఫ్, కొల్లూరి లేమిల్, పోగుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# 19వ వార్డులో.. ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పంజాల సతీష్ కుమార్



- 19వ సమగ్ర అభివృద్ధియే లక్ష్యం
- చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేసిన కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పంజాల సతీష్ కుమార్-రాగిణి దంపతులు

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 7**

ఈనెల 11న హుజురాబాద్ పట్టణంలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో.. 19వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా పంజాల సతీష్ కుమార్ గా మీ ముందుకు వచ్చానని తనను ఆదరించి గెలిపిస్తే.. 19వ వార్డు సమగ్ర అభివృద్ధియే వార్డు లక్ష్యంగా పనిచేసి, ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ నాయకులు, 19వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పంజాల సతీష్ కుమార్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం పార్టీ శ్రేణులు నాయకులతో కలిసి పంజాల



సతీష్ కుమార్-రాగిణి దంపతులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆప్యాయంగా పలకరిస్తూ.. కాంగ్రెస్ పార్టీ గెలుపు ఆవశ్యతను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించడమే తన ప్రథమ కర్తవ్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను మున్సిపాలిటీ దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సంక్షేమం, వృద్ధులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.
తాను ఎన్నికైన తర్వాత ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో





ఉంటూ, వార్డు అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతానని చెప్పారు. మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో చూపే నాయకత్వాన్ని ప్రజలు చూడబోతున్నారని సతీష్ కుమార్ పేర్కొన్నారు. తనను ఆశీర్వదించి గెలిపించాలని, సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని 19వ వార్డు ప్రజలను కోరారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, నాయకులు, కాలనీవాసులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 9వ డివిజన్ లో బీజేపీ ప్రచారం

- ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థిస్తున్న బండారి గాయత్రి దేవి




**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 7**

నగరంలోని 9వ డివిజన్ లో బీజేపీ అభ్యర్థి బండారి గాయత్రి దేవి ప్రచారం విస్తృతంగా సాగుతోంది. ఇంటింటికి వెళ్లి తనకు ఓటు వేయాలంటూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలో ప్రచారం చేశారు. తనను గెలిపిస్తే డివిజన్ లోని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నగరపాలక సంస్థలో బీజేపీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. కేంద్రం స్మార్ట్ సిటీ గా నగరాన్ని ఎంపిక చేస్తేనే అభివృద్ధి సాధ్యపడిందని, బీజేపీతోనే కరీంనగర్ రూపురేఖలు మారుతాయన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం..

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ఈ నెల 9 నుండి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి.




**భారతీయ వెలుగు వరంగల్, ఫిబ్రవరి 7**

సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఓరిజినల్) జిల్లా పౌరసంబంధాల అధికారి నకు సమర్పించాలన్నారు.
యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు మాత్రమే సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వీరభద్రస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి

- శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రధానకార్యదర్శి కాసుల వినోద్

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 7**

కురవి శ్రీ వీరభద్రస్వామి ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రధానకార్యదర్శి కాసుల వినోద్ అన్నారు. మహా శివరాత్రిని పురస్కరించుకుని ఈనెల 16వ తేదీన శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో కురవి శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్న మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమ ఏర్పాట్లపై శనివారం కాచిగూడలోని సేవా సమితి కార్యాలయంలో ప్రతి నిధులతో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాసుల వినోద్ మాట్లాడుతూ.. గత 8 సంవత్సరాలుగా ప్రతి ఏటా 4వేల మందికిపైగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎప్పటిలాగే ఈసారి



కూడా చేపట్టనున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమ ఏర్పాట్లపై పలువురు తమ సలహాలు, సూచనలు ఈ సందర్భంగా తెలియజేశారు. జ్ఞాన సాధనకు భక్తి, వైరాగ్యం, తపస్సు, పఠనం, జపం లాంటి అనేక మార్గాలు ఉన్నాయని, వాటిల్లో సులభంగా ఫలితాన్నిచ్చేది భక్తి మార్గమని ఆయన అన్నారు. భక్తి భావం ప్రతి ఒక్కరు పెంపొందించు కోవాలని ఆయన సూచించారు. శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రతినిధులు నాలుగు రోజుల పాటు మహబూబాబాద్ జిల్లా



కురవి శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవాలయం వద్ద తమ సేవలను అందించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ వీరభద్రస్వామి దేవాలయం మాజీ చైర్మన మేకల దామోదర్ రెడ్డి, శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాల ఉత్సవ కమిటీ సభ్యులు కాసుల మల్లిఖార్జున్, సీనియర్ అడ్వొకేట్స్ కొండూరు వినోద్ కుమార్, కానుగు దేవేందర్, ఎం.నగేష్. ఎం. దీపిక, చిత్తరంజన్, మించు ఆనంద్వు, ఎం.విష్ణువర్ధన్ రావు, కె.రమణ, నర్రా సాయికిరణ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఏకో టూరిజం అభివృద్ధికి కృషి

- కేరళ తరహాలో హౌజ్ బోట్ల నిర్మాణం
- పర్యాటక రంగానికి బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యం
- నంది అవార్డులపై త్వరలోనే నిర్ణయం

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆలోచన మేరకు రాష్ట్రంలో ఏకో టూరిజం అభివృద్ధి చేస్తున్నాం.. సినిమా టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రాజమండ్రిలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పర్యాటక రంగానికి బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం సుమారు రూ.150 కోట్ల పెట్టుబడులు ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. సినిమా టూరిజం అభివృద్ధి ద్వారా రాష్ట్రానికి కొత్త గుర్తింపు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇక, కేరళ మోడల్‌ను అనుసరిస్తూ రాజమండ్రి, విజయవాడ నగరాల్లో హౌస్ బోట్లను ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉందని కందుల దుర్గేష్ తెలిపారు. గోదావరి నదిని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసి దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యమన్నారు. అయితే, గత వైసీపీ పాలనలో పర్యాటక రంగం పూర్తిగా నాశనమైందని మంత్రి విమర్శించారు. టూరిజంతో పాటు కళాకారులను కూడా మోసం చేశారని ఆరోపించారు. కళలను, కళాకారులను ప్రోత్సహించేందుకు ఇకపై ఉగాది అవార్డులు అందజేస్తామని ప్రకటించారు.ఞాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలిపారు మంత్రి కందుల దుర్గేష్? ఇందులో అధిక శాతం ఉద్యోగాలు పర్యాటక శాఖ ద్వారా కల్పించాలన్నదే పవన్ కల్యాణ్, చంద్రబాబు నాయుడు ప్రభుత్వ సంకల్పం అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా సాగుతోందని మంత్రి అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోందన్నారు.
హైదరాబాద్‌లో హైటెక్ సిటీ తరహాలో అమరావతిలో 'క్వాంటమ్ వాలీ' నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయని తెలిపారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.428 కోట్ల పెట్టుబడులు సమకూర్చినట్లు చెప్పారు. మరోవైపు.. 2027 జూన్ 26 నుంచి 12 రోజుల పాటు గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని మంత్రి ప్రకటించారు. గోదావరి నది పొడవున ఎక్కడ స్నానం చేసినా పుష్కర పుణ్యం లభిస్తుందనే విధంగా ప్రచారం చేస్తామని తెలిపారు. టూరిజం, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందని ఈ సందర్భంగా కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. నంది అవార్డులపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ కీలక ప్రకటన చేశారు. నంది నాటకోత్సవాలు, అవార్డులపై కార్యాచరణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడామని తెలిపారు. రెండు, మూడు నెలల్లోనే నంది అవార్డులు ప్రదానం చేస్తామని స్పష్టం చేశారు. ఫిలిం టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. కొత్త టూరిజం పాలసీ ద్వారా ఏపీలో 4,373 హోటల్స్‌లో రూమ్‌లు ఏర్పాటు చేశామని మంత్రి దుర్గేశ్ పేర్కొన్నారు.

# విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి

- గ్లోబల్ పీపుల్ ఆపరేషన్స్ సీనియర్ డైరెక్టర్ అండ్ హెడ్ అరవింద్ మాథూర్

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 7**

నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడం ద్వారానే కెరీర్లో అత్యుత్తమ అవకాశాలు అందిపుచ్చుకునేందుకు విద్యార్థులకు అవకాశం లభిస్తుందని గ్లోబల్ పీపుల్ ఆపరేషన్స్ సీనియర్ డైరెక్టర్ అండ్ హెడ్ ఆరవింద్ మాథూర్ అన్నారు. అవంతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో గుంతపల్లిలోని ఇంజనీరింగ్ కళాశాలలో రెండవ రోజు శనివారం జరిగిన 'టెక్ ఇగ్నేట్ - 2026' సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగు పరుచకోవాలని సూచించారు. నిత్య జీవితంలో ఎదురయ్యే సవాళ్లను




ఎదుర్కొనేందుకు అవసరమైన సాంకేతికతకు ఊతమిచ్చేలా విద్యా సంస్థలు పనిచేయాలని అన్నారు. ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉంటుందన్నారు. విద్యార్థులను ఉద్యోగాలకు సిద్ధమయ్యే విధంగా తీర్చిదిద్దుతున్నందుకు అవంతి విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస్ రావు గారిని ఆయన అభినందించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రాయపూర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్వి రమణ మాట్లాడుతూ.. ఇటువంటి టెక్నికల్ ఫెస్ట్ ల్లో పాల్గొనడం చాలా మంచిదని, తెలియని విషయాలను ఎన్నో నేర్చుకోవచ్చని వివరించారు. ఇలాంటి ఫెస్ట్ లు విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అవంతి విద్యా సంస్థల చైర్మన్ ఎం. శ్రీనివాస్ రావు, ఎంఎస్ఎంఈ హైదరాబాద్ డిప్యూటీ మేనేజర్ అబ్దుల్ ఖాదర్, ట్రిపుల్ ఐటీ డీఎం కర్నూల్ కళాశాల ప్రొఫెసర్ నాగరాజు, అవంతి కళాశాల డైరెక్టర్ వై. జయప్రద, ప్రిన్సిపాల్ పిహెచ్పీ శేషతల్పసాయి, కళాశాల ఇంచార్జి బోసుబాబు, పీఆర్ ఓ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పథకం పేరుమార్పుతో నష్టం లేదు

ఉపాధి హామీ పథకం పేరు మార్పు వల్ల కూలీలకు ఎలాంటి నష్టం జరగదని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ పేర్కొన్నారు. రావుల చెరువులో పట్టాదారు పుస్తకాలను పంపిణీ చేశారు. దీంతో రైతులకు మేలు జరిగిందని, వారి భూమికి భరోసా దక్కిందన్నారు.
బత్తలపల్లిలో నిర్వహించిన వీబీజీరాంజీపై అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం వల్ల గతంలో రాజకీయ నాయకులు, వారి అనుచరులే లబ్ది పొందారన్నారు. అందుకే లోపాలను సవరించి గ్రామాలను అభివృద్ధి చేయడానికి పథకం పేరు మార్చినట్లు తెలిపారు. దేశంలో గాంధీవారసులు లేకున్నా ఆయన పేరు పెట్టుకుని కొందరు చెలామణి అవుతున్నారని ఎద్దేవా చేశారు. మహిళల బాధను అర్థం చేసుకున్న ప్రధాని మోదీ దేశంలో 12 కోట్ల వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు చేసిన అక్రమాలు, దౌర్జన్యాలు ప్రజలు మరచిపోలేదన్నారు. కొంత మంది కేటుగాళ్లు అధికారంలో ఉండి కూడా ఏ అభివృద్ధి చేయకుండా, వారు మాత్రమే అభివృద్ధి చెందారని వి మర్శించారు. అంతకు మునుపు ఉమ్మడి జిల్లాలోని సత్యసాయి తాగునీటి పథకం కార్మికులు మంత్రి సత్యకుమార్‌ను కలిసి వారి సమస్యలను విన్నవించారు. స్పందించిన మంత్రి సమస్యను సీఎం, డీసీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. విద్యార్థులకు బీజేపీ నాయకులు కేతిరెడ్డి దివాకర్‌రెడ్డి క్రికెట్ కిట్లు మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కూటమి నాయకులు వీరనారప్ప, నారాయణరెడ్డి, వెంకటేశ్వరెడ్డి, వెంకటచౌదరి, రమణ, చల్లాశ్రీనివాసులు, నారాయణస్వామి, సురేంద్ర పాల్గొన్నారు.

# ఘనపూర్ లో 18కి 18వార్డులు కాంగ్రెస్ గెలవబోతుంది..

- అడిగిన వెంటనే ఘనపూర్ ను మున్సిపాలిటీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే..
- మన మున్సిపాలిటీలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం
- 11న జరిగే ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ఘనపూర్ మున్సిపాలిటీకి మరో 50 కోట్ల నిధులు మంజూరు
- నియోజకవర్గానికి వచ్చే ఇండ్లతో పాటు అదనంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 7**
స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో 18కి 18వార్డులు గెలిచి ముఖ్యమంత్రికి బహుమానంగా ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. శనివారం స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మున్సిపాలిటీ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. రెండు సంవత్సరాల క్రితం ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రజలకు నేరుగా మేలు చేసే పథకాలను అమలు చేస్తోందన్నారు. పేదవాడికి భరోసా కల్పించే విధంగా ప్రతీ ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం సరఫరా, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వంటి పథకాలు అమలులో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యా, వైద్య రంగాలను నిర్లక్ష్యం చేయడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి ప్రతి నియోజకవర్గానికి రూ.200 కోట్లతో అత్యాధునిక సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను యుద్ధప్రాతిపదికన నిర్మిస్తున్నామని తెలిపారు.
గత పది సంవత్సరాల్లో పేదవాడికి ఇల్లు కట్టుకునే కల కలగానే మిగిలిందని, అప్పటి ప్రభుత్వం ఎన్నికల సమయంలో బొమ్మలు చూపించి ప్రజలను మభ్యపెట్టిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట వేల కోట్లు ఖర్చు చేసినా పేదలకు ఇళ్లు మాత్రం ఇవ్వలేదని తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద ఇంటి విస్తీర్ణాన్ని బట్టి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేస్తూ గృహ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా లక్షా యాభైవేల ఇళ్లు పూర్తయ్యాయని, మరో మూడు లక్షల ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. ఏప్రిల్ నెలలో తప్పనిసరిగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను పేదలకు అందిస్తామని హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి వచ్చే కోటాతో పాటు అదనంగా ఇండ్లు మంజూరు చేస్తానని తెలిపారు. అలాగే మున్సిపాలిటీ అభివృద్ధికి మరో 50 కోట్లు చేసే విధంగా ముఖ్యమంత్రి గారికి నా తరఫున సిఫార్సు చేస్తానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వానికే మద్దతు ఇచ్చి, సంక్షేమ పాలనను కొనసాగించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ జన ప్రభంజనాన్ని చూస్తేనే తెలుస్తుంది వార్ వన్ సైడ్ అయ్యిందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. ప్రత్యర్థి పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు. గత పాలకుల హయాంలో స్టేషన్ ఘనపూర్ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని, హామీలకే పరిమితమైన పాలన కొనసాగిందని విమర్శించారు. కడియం శ్రీహరి శ్రమ ఫలితంగానే స్టేషన్ ఘనపూర్ కు మున్సిపాలిటీ హోదా లభించిందని గుర్తు చేశారు. గతంలో మున్సిపాలిటీ చేస్తామని మాటలకే పరిమితమైన నేతలే ఇప్పుడు ఓటు అడగడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. కేవలం రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గా నికి దాదాపు రూ.1400 కోట్ల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నా రని చెప్పారు. సెప్టెంబరులోనే రూ.50 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరయ్యాయని, ఈ నిధులు సక్రమంగా వినియోగించాలంటే స్వచ్ఛమైన పాలన ఇచ్చే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. గత పాలనలో అవినీతి కారణంగా డ్రైనేజీలు, రోడ్లు, మౌలిక వసతులు అస్తవ్యస్తమయ్యాయని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమే వాటిని సరిదిద్దుతోందన్నారు. మున్సిపాలిటీ హోదా తీసుకువచ్చింది కాంగ్రెస్ అయితే, దాన్ని అభివృద్ధి చేసే బాధ్యత కూడా కాంగ్రెస్‌దేనని స్పష్టం చేశారు. ప్రత్యర్థి పార్టీలకు ఓటేస్తే అభివృద్ధి నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాంగ్రెస్‌కు మద్దతిస్తే మరో రూ.50 కోట్ల నిధులు కూడా తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు. ఓటు అనేది కేవలం హక్కు మాత్రమే కాదని, అభివృద్ధికి ఆయుధమని వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీకి 500 ఇళ్లు మంజూరు చేస్తామని, ప్రతి వార్డుకు 25 ఇళ్ల చొప్పున కేటాయిస్తామని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో మరిన్ని ఇళ్లు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని చెప్పారు. ఇప్పటికే ఎంపీగా తాను స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీకి రూ.3.5 కోట్ల నిధులు మంజూరు చేశానని తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఇన్‌చార్జి మంత్రి కలిసి స్టేషన్ ఘనపూర్ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే మున్సిపల్ చైర్మన్ కూడా కాంగ్రెస్ వాడేనని, స్టేషన్‌గనపూర్ ను కాంగ్రెస్ అడ్డాగా మారుస్తామని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆశీర్వాదంతో మరోసారి ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. అడిగిన వెంటనే స్టేషన్ ఘనపూర్ ను మున్సిపాలిటీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ గారికే దక్కుతుందని తెలిపారు. మున్సిపాలిటీ గా మారిన ఘనపూర్ లో చాలా సమస్యలు ఉన్నాయని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్ళగానే 50కోట్ల నిధులు మంజూరు చేశారని వెల్లడించారు. ఇప్పటికే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 1400కోట్ల రూపాయలతో గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. మన ఘనపూర్ మున్సిపాలిటీలో చాలా సమస్యలు ఉన్నాయని అన్నారు. ఏ వార్డుకు వెళ్లినా, ఏ కాలనీకి వెళ్లినా సరైన సిసి రోడ్లు లేవు, డ్రైనేజిలు లేవు, వరద కాలువలు లేవని తెలిపారు. ఘనపూర్ మున్సిపాలిటీలో ప్రజల సమస్యలు అన్ని పరిష్కారం అయి అభివృద్ధిలో మాడల్ మున్సిపాలిటీ గా నిలవాలి అంటే కాంగ్రెస్ ప్రభుత్వ సహకారం కావాలని తెలిపారు. అందుకు మనం స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో 18కి 18వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. 15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉన్న వ్యక్తి చిల్లర పనులు, చిలిపి చేష్టలతో నియోజకవర్గానికి చెడ్డ పేరు తెచ్చాడని, పనులు, పదవులు, పథకాలు అమ్ముకొని అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. అధికారంలో ఉన్ననాడే ఏమి చేయని వాడు, ఇప్పుడు ఎం చేస్తాడు, ఎలా చేస్తాడో ప్రజలు ఆలోచించాలని తెలిపారు. వాళ్ళ మాయ మాటలు నమ్మి ఓటు వేస్తే మనమే తీవ్రంగా నష్టపోతామని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలి అంటే ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని కావున చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 18వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, వార్డు ఇంచార్జ్ లు, పరిశీలకులు, భారీగా తరలివచ్చిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 26 వార్డు సమగ్ర అభివృద్ధియే నా లక్ష్యం

- కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి
- 26వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి బొంగోని ప్రవీణ్








**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 7**
26వ వార్డు అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని, స్టేషన్గన్పూర్ లోనే 26వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని, ఈ నెల 11న హుజురాబాద్ పట్టణంలో జరిగే మున్సిపల్ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని 26వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి బొంగోని ప్రవీణ్ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం బిజెపి పార్టీ నేతలు, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ.. బిజెపి గెలుపు ఆవశ్యకతను వివరిస్తూ.. ఎన్నికల ప్రచారంలో ముందుకు సాగారు. అనంతరం బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి బొంగోని ప్రవీణ్ మాట్లాడుతూ.. 5వ వార్డును అభివృద్ధి పథంలో నడిపించడమే కాకుండా ప్రతి అర్హత కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.
వార్డులో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే మహిళలు, యువత, వృద్ధులు, పేదల సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా ప్రతినిధులుగా పనిచేస్తామని స్పష్టం చేశారు. బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయడంలో తాము కృషి చేస్తామని చెప్పారు. ప్రజల సహకారం, ఆశీర్వాదాలతో 26వ వార్డును సమగ్ర అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు నిరంజన్, స్థానిక నాయకులు, కాలనీవాసులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 20వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా..




- చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి
- 20 వార్డు ఓటర్లకు విజ్ఞప్తి చేసిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చింతల నిర్మల శ్రీనివాస్





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 7**
ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో.. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చామని, ఆదరించి గెలిపిస్తే 20 వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని 20వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి చింతల నిర్మల– శ్రీనివాస్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆప్యాయంగా పలకరిస్తూ.. కాంగ్రెస్ పార్టీ గెలుపు ఆవశ్యకతను వివరిస్తూ.. ప్రచారంలో ముందుకు సాగారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. 20వ వార్డు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపాలనే సంకల్పంతో మీ ముందుకు వచ్చామని, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం” అని తెలిపారు. ప్రజలతో నిత్యం సంప్రదింపులు కొనసాగిస్తూ, వార్డు అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు సంక్షేమ పథకాలు, వృద్ధులకు భరోసా కల్పించే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తానని పేర్కొన్నారు. నిజాయితీ, పారదర్శకతతో ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని, 20వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు ప్రజల ఆశీర్వాదం, మద్దతు అవసరమని, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా 20వ వార్డు ప్రజలను చింతల నిర్మల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 21వ వార్డు సమగ్ర అభివృద్ధియే నా లక్ష్యం

- 'కమలం పువ్వు” గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి
- 21 వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేసిన బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి నీల కుమార్







**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 7**
ఈనెల 11న జమ్మికుంట పట్టణంలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపిస్తే.. 21 వ వార్డు సమగ్ర అభివృద్ధియే లక్ష్యంగా పనిచేసి, పట్టణంలోనే ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి నీల కుమార్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం బిజెపి పార్టీ శ్రేణులు, నాయకులుతో కలిసి 21 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆప్యాయంగా పలకరిస్తూ.. బిజెపి ఆవశ్యతను వివరిస్తూ.. ప్రచారంలో ముందుకు సాగారు. ఈ సందర్భంగా బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి నీల కుమార్ మాట్లాడుతూ..వార్డు సమగ్ర అభివృద్ధియే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానన్నారు. ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కరించే బాధ్యతాయుత కౌన్సిలర్‌గా పని చేస్తానని నీల కుమార్ పేర్కొన్నారు. అభివృద్ధి, పారదర్శక పాలన కోసం తనకు మద్దతు తెలపాలని ఆయన ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు షీలా జయప్రకాష్, వీణవంక శివ, డాక్టర్ నరసింహ రాజు, సదానందం, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, కాలనీవాసులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరంగా సిఎం సహాయనిధి
## లబ్దిదారులకు చెక్కులు అందచేసి మంత్రి

పేదల పాలిట కల్పతరువు సీఎం సహాయక నిధి అని రాష్ట్ర రోడ్లు, భవనాలు ,పెట్టుబడులు ,మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు . శనివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కులనుమంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయక నిధి కింద 65 మంది లబ్దిదారులకు రూ. 9.20 లక్షల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎల్ ఓ సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) కింద ఇద్దరు లబ్దిదారులకు రూ.6.75 లక్షలు అందజేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయక నిధి పేద ప్రజలకు వరం లాంటిది అన్నారు. అనారోగ్యంతో బాధపడే ఎంతోమందిని సీఎం సహాయక నిధి కింద ఆదుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద ప్రజల ఆరోగ్యం కోసం ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మంత్రి బీసీ తెలిపారు. సీఎం సహాయక నిధి కింద త్వరితగతిన లబ్దిదారులకు సాయం అందేలా వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. నిరుపేద ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు కూటమి ప్రభుత్వంలో కనీవినీ ఎరుగని రీతిలో వైద్య సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు.

## సీమ గురించి మాట్లాడే అర్హత వైకాపాకు లేదు

- బాబు ముందుచూపుతోనే అనంతకు 40 టిఎంసిల నీరు
- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

రాయలసీమ ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కరువుతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాకు ప్రస్తుతం 40 టీఎంసీల మేర నీరు వస్తోందంటే అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపే కారణమన్నారు. మండలంలోని కుంటిమద్ది చెరువును ఆమె పరిశీలించి, గంగపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాయలసీమకు ఏదో ద్రోహం జరిగిపోయిందని ఊగిపోతున్న వైసీపీ నాయకులకు కళ్లముందే హంద్రీనీవా నీరు పారుతున్న దృశ్యాలు కనిపించలేదా అని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో సీమకు నీరందించే ప్రాజెక్టులపై వైసీపీ ప్రభుత్వం ఎంత ఖర్చుచేసిందో చెప్పగలరా అని నిలదీశారు. హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తిగా
నిర్లక్ష్యం చేశారన్నారు. పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల పథకమే అందుకు నిదర్శనమన్నారు. టీడీపీ హయాంలో రూ.804 కోట్లతో రెండు రిజర్వాయర్ల నిర్మాణంతోపాటు పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ప్రారంభమయ్యాయన్నారు. కొంతవరకు భూసేకరణతోపాటు 30 శాతం కాలువ పనులు చేశారన్నారు. తరువాత వైసీపీ హయాంలోఓ ఏం పనులు చేశారో చెప్పాలంటూ నిలదీశారు. ఉన్నవి రద్దు చేసి.. కొత్తవి తెస్తామని ప్రగల్భాలు పలికి.. ఆఖరుకు చేసింది ఏమిలేదన్నారు. అనుమతులు లేకుండానే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రారంభించి, రూ.900 కోట్లు కొల్లగొట్టారన్నారు. వాస్తవంగా ఈ ప్రాజెక్టుకు అనుమతులు లేనికారణంగా 2020లోనే ఆపేశారన్నారు. కూటమి ప్రభుత్వం 19 నెలల్లోనే రూ.8వేల కోట్లు సీమ ప్రాజెక్టులకు ఖర్చు చేసిందన్నారు. వైసీపీ నేతలు ఉనికి కాపాడుకునేందుకే మాట్లాడుతున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# 12న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొనాలి



**భారతీయ వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), ఫిబ్రవరి 7:**
ఈనెల 12న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెలో ఎన్టిపిసి ఒప్పంద కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఎన్టిపిసి కార్మిక సంఘాల ఐక్య కూటమి(జేఏసీ) పిలుపునిచ్చారు. ఎన్టిపిసి కృష్ణ నగర్ లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. పరిశ్రమల భద్రత, వృత్తి పరమైన సమస్యలు, కార్మికుల సంక్షేమంపై తీసుకువచ్చిన 44 చట్టాలను.. కేంద్ర ప్రభుత్వం ఇటీవల 4 కోడ్లుగా మార్చిందని వివరించారు. ఈ కొత్తగా తీసుకువచ్చిన 4 కోడ్ల ను వెంటనే ప్రభుత్వం ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఇది కార్మికుల సంక్షేమం కాకుండా పరిశ్రమల యజమాన్యాల సంక్షేమం కోసమే ప్రవేశపెడుతున్నారని తెలిపారు. పారిశ్రామిక వర్గాలకు అనుకూలంగా ఉన్న చట్టాలు కార్మికుల, కార్మిక సంఘాల ను నిర్వీర్యం చేసే దిశగా ఉన్నాయని వివరించారు. ఎన్టిపిసి ఒప్పంద కార్మికులు ఈనెల 12న జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని వివరించారు. విలేకరుల సమావేశంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు సిహెచ్.ఉపేందర్, చిలుక శంకర్, భూమల్ల చందర్, గీట్ల లక్ష్మారెడ్డి, పిఎన్.భూషణం, కడారి సునీల్, భూమయ్య, జి.సత్యనారాయణ, సత్యం, జమీల్, రాజయ్య, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 29వ డివిజన్ లో సింహానికి విశేష స్పందన






**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 07:**
రామగుండం కార్పొరేషన్ 29వ డివిజన్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న ఏఐఎఫ్బీ కార్పొరేటర్ అభ్యర్థి పల్లికొండ పూజా రాజేష్ గడపగడపకు ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంలో ప్రజల నుంచి విశేష స్పందన వస్తుంది. పల్లికొండ పూజా రాజేష్ ప్రజల సమస్యలు గుర్తెగిన వ్యక్తిగా, ప్రజల సాధక బాధకాలు తెలిసిన సామాన్యునిగా రేపటి మన డివిజన్ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా శ్రమిస్తానన్నారు. డివిజన్లో కలియ తిరుగుతూ ప్రజలంతా నీ వెంటే అని మద్దతు ఇస్తున్నారని, గెలుపు అవకాశాలు సింహం గుర్తుకే ఉన్నాయని, పదవి ఉన్నంతవరకు కాదు.. ప్రాణం ఉన్నంతవరకు ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతానని ప్రజలతో మమేకమై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.

# 12న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొనాలి

**భారతీయ వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), ఫిబ్రవరి 7:**
ఈనెల 12న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెలో ఎన్టిపిసి ఒప్పంద కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఎన్టిపిసి కార్మిక సంఘాల ఐక్య కూటమి(జేఏసీ) పిలుపునిచ్చారు. ఎన్టిపిసి కృష్ణ నగర్ లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు.



పరిశ్రమల భద్రత, వృత్తి పరమైన సమస్యలు, కార్మికుల సంక్షేమంపై తీసుకువచ్చిన 44 చట్టాలను.. కేంద్ర ప్రభుత్వం ఇటీవల 4 కోడ్లుగా మార్చిందని వివరించారు. ఈ కొత్తగా తీసుకువచ్చిన 4 కోడ్ల ను వెంటనే ప్రభుత్వం ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఇది కార్మికుల సంక్షేమం కాకుండా పరిశ్రమల యజమాన్యాల సంక్షేమం కోసమే ప్రవేశపెడుతున్నారని తెలిపారు. పారిశ్రామిక వర్గాలకు అనుకూలంగా ఉన్న చట్టాలు కార్మికుల, కార్మిక సంఘాల ను నిర్వీర్యం చేసే దిశగా ఉన్నాయని వివరించారు. ఎన్టిపిసి ఒప్పంద కార్మికులు ఈనెల 12న జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని వివరించారు. విలేకరుల సమావేశంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు సిహెచ్.ఉపేందర్, చిలుక శంకర్, భూమల్ల చందర్, గీట్ల లక్ష్మారెడ్డి, పిఎన్.భూషణం, కడారి సునీల్, భూమయ్య, జి.సత్యనారాయణ, సత్యం, జమీల్, రాజయ్య, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు సంస్కారం కూడా నేర్పండి పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలదే

విద్యాసంస్థల్లో పిల్లలకు విద్యతో పాటు సంస్కారాన్ని కూడా నేర్పించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. పిల్లలను సంస్కారవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలపై ఉందన్నారు. చదువు అంటే కేవలం ఉద్యోగం సంపాదించడమే కాదని, సమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తులుగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. అభివృద్ధి అంటే భవనాలు కట్టడం మాత్రమే కాదని, ప్రకృతిని కాపాడుకునే బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. పెందుర్తిలోని బాలాజీ హై ఫీల్డ్స్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం.. భారతదేశమని అన్నారు వెంకయ్యనాయుడు. ఈ మధ్యకాలంలో కొంతమంది నాయకులు విర్రవీగుతూ బూతులు తిడుతున్నారని విమర్శించారు. అలాంటి వారికి ప్రజలు పోలింగ్ బూత్‌లోనే తగిన సమాధానం చెప్పాలన్నారు. రాజకీయ నాయకులకు బూతులు మాట్లాడటం ఒక ఫ్యాషన్‌లా మారిపోయిందని మండిపడ్డారు. ఎంత ఎక్కువ బూతులు మాట్లాడితే అంత పబ్లిసిటీ వస్తుందని కొందరు భావిస్తున్నారని విమర్శించారు. రాజకీయ నాయకులు అందరికీ ఆదర్శంగా ఉండాలని మాజీ ఉపరాష్ట్రపతి సూచించారు. కార్యక్రమంలో పెందుర్తి శాసనసభ్యులు కంచికల రమేశ్ బాబు, విశాఖపట్నం మేయర్ పీల శ్రీనివాస్‌లతో పాల్గొన్నారు. ఇందులో భాగంగా స్కూల్ పిల్లలతో కొంతసేపు సరదాగా మాట్లాడిన మాజీ ఉపరాష్ట్రపతి.. ఆ తర్వాత స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.

# ప్రచారంలో గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న 9వ వార్డు బీజేపీ అభ్యర్థి పొనగంటి రవీందర్ (పి.జె.ఆర్)



**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట :పిబ్రవరి 7**
జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల వేడి రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో 9వ వార్డులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పొనగంటి రవీందర్ (పి.జె.ఆర్) ప్రచారంలో వేగం పెంచుతూ దూసుకుపోతున్నారు. ఇంటింటి ప్రచారం, వీధివీధి సమావేశాలు, ప్రజలతో నేరుగా మమేకమవుతూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా వింటూ, తాను కౌన్సిలర్‌గా గెలిస్తే పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇస్తున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాలు, పారిశుధ్యం, పేదల గృహ సమస్యలు వంటి కీలక అంశాలపై స్పష్టమైన ప్రణాళికను ప్రజల ముందు ఉంచుతూ విశ్వాసం కలిగిస్తున్నారు.
ప్రచారంలో భాగంగా యువత, మహిళలు, వృద్ధులతో ప్రత్యేకంగా సమావేశమవుతూ వార్డు అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తానని తెలిపారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల భద్రత, స్వచ్ఛమైన వాతావరణం కోసం బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జమ్మికుంట పట్టణానికి మరింత మేలు చేస్తాయని పేర్కొన్నారు.
పొనగంటి రవీందర్ ప్రచారానికి వార్డు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రచారంలో పాల్గొనడం, బీజేపీ జెండాలు ఎగరవేయడం ద్వారా మద్దతు ప్రకటిస్తున్నారు. ముఖ్యంగా పి.జె.ఆర్ యొక్క అందుబాటు స్వభావం, సేవాభావం ప్రజలను ఆకర్షిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.
ఈ సందర్భంగా పొనగంటి రవీందర్ మాట్లాడుతూ, "9వ వార్డు అభివృద్ధే నా ఏకైక లక్ష్యం. మాటలకే పరిమితం కాకుండా పనుల ద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబెడతాను. ప్రతి సమస్యకు పరిష్కారం చూపే కౌన్సిలర్‌గా నిలుస్తాను" అని ధీమా వ్యక్తం చేశారు.
మొత్తానికి జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల్లో 9వ వార్డు బీజేపీ అభ్యర్థిగా పొనగంటి రవీందర్ (పి.జె.ఆర్) ప్రచారంలో దూసుకుపోతూ ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసురుతున్నారు.

# ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలు ఎస్ జి టి ఉపాధ్యాయ పోస్టుల రద్దును విరమించాలి

- » జీవో 25ని సవరించాలి సమస్యల పైన తెలంగాణ
- » రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుని కలిసిన
- » సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు



**భారతీయ వెలుగు వెల్దుర్తి వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 7**
జీవో25 ద్వారా రేషనలైజేషన్ ప్రక్రియను మొదలు పెట్టుటకు ముందు జీవో25 ను సవరించి విద్యార్థుల ఉపాధ్యాయుల నిష్పత్తిని తగ్గించిన తరువాతనే రేషనలైజేషన్ ప్రక్రియను చేపట్టాలిఉద్యోగ ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులన్నీ ని క్లియర్ చేయాలి
సిపిఎస్ఉద్యోగుల విషయంలో డిఏ ఎరియర్స్ ఇన్స్టాల్మెంట్స్ ని విడుదల చేయాలి
రిటైర్డ్ ఉపాధ్యాయుల బెనిఫిట్స్ ని ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించాలి పండితే వ్యాయామం ఉపాధ్యాయ పోస్టుల ఉన్నతీకరణలో జీవోలను సవరిస్తూ మళ్ళీ ఎస్జీటీలకు అవకాశం కల్పించాలి ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులను బంజూరి చేయాలి
ఈ కార్యక్రమంలో ఎస్ జి టి యురాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు కె. మహిపాల్ రెడ్డి, అరికలవెంకటేశం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు పాల్గొన్నారురాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కరివేద మహిపాల్ రెడ్డి, అరికెల వెంకటేశం యదాద్రి జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రజలు స్వచ్ఛందంగా, భయభ్రాంతులు లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- మద్యం, డబ్బుల ప్రలోభాలకు దూరంగా ఉండాలి :
- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్
- జమ్మికుంట గాంధీ చౌరస్తాలో ఓటరు అవగాహన హోర్డింగ్ ఏర్పాటులిలి




**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 7**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వచ్ఛందంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఓటరు అవగాహన హోర్డింగ్‌ను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యపరిచారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ,ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన హక్కు అని,అది ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వంటిదని అన్నారు.ప్రతి ఒక్క ఓటరు తమ భవిష్యత్తును నిర్ణయించే ఈ హక్కును మద్యం, డబ్బులు, బహుమతులు వంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని సూచించారు.ఎన్నికల సమయంలో కొందరు అసాంఘిక శక్తులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడానికి ప్రయత్నిస్తారని, అటువంటి వాటికి తావు ఇవ్వకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా, బాధ్యతాయుతంగా వినియోగించుకున్నప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం నిలబడుతుందని స్పష్టం చేశారు.ప్రతి ఓటరు తప్పకుండా పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటును వినియోగించుకోవాలని, అధిక ఓటింగ్ శాతం నమోదైతేనే మంచి పాలనకు మార్గం సుగమమవుతుందని తెలిపారు. ఓటరు అవగాహన కార్యక్రమాలు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి నిరంతరంగా కొనసాగుతున్నాయని ఆయన వెల్లడించారు.ఈ అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, టిపిఓ శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రఫీ, తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఇలాంటి హోర్డింగ్‌లు ఏర్పాటు చేసి ప్రజల్లో ఓటు హక్కుపై చైతన్యం తీసుకువస్తామని మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం జమ్మికుంట పట్టణ ప్రజల్లో మంచి స్పందన పొందింది.

# అందోల్ – జోగిపేట మున్సిపాలిటీలో మంత్రి దామోదర్ రాజనర్సింహ విస్తృత ప్రచారం







**-వార్డు ప్రజల వారీగా ముఖాముఖీ భేటీ**
**-వార్డులలో సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి**
**-సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని హామీ**

**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టమన్నారు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాదిస్తుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కోన్నారు . రాష్ట్ర వ్యాప్తంగా 75 నుంచి 80% సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆయన వెల్లడించారు.ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ,వడ్డీ లేని రుణాలు, విద్యా, వైద్య రంగాల్లో పెను మార్పులు, ఉచిత బస్సు, గృహలక్ష్మి .జెఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, ఏకీకృత పాఠశాల నిర్మాణం రేషన్ కార్డులు, ఉద్యోగాల నియామకాలు , నర్సింగ్ కాలేజీ , హాస్టల్ ల నిర్మాణం , కేజీబీవీ లు , మోడల్ స్కూల్ , స్కిల్ డవలప్ మెంట్ సెంటర్ , అధునాతన ఆసుపత్రి నిర్మాణం , మహిళ పాలిటెక్నిక్ ఇలా అన్ని రంగాలలో అందోలు-జోగిపేటను అభివృద్ధి చేస్తున్నామన్నారు.
రాబోయే రోజుల్లో జోగిపేట లో పరిశ్రమల ఏర్పాటు కు కృషి చేసి మహిళలకు ఉపాధి , ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు . రాష్ట్రము లో ఎక్కడ చూసినా కాంగ్రెస్ కు అనుకూల వాతావరణం కనిపిస్తుందన్నారు . మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని సాధిస్తుందని మంత్రి వెల్లడించారు . మున్సిపాలిటీలలో ఏ వార్డుకు వెళ్లిన ప్రజల నుంచి భారీ స్పందన ఉందని, వారి సమస్యలు, కష్టాలు విని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు.
సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారి సంక్షేమం కోసం ప్రణాళికలు చేపట్టడం జరుగుతుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు ..
అందరికీ ఉచిత వైద్యం ఉండేలా వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామన్నారు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. జోగిపేట లోని ప్రాంతీయ ఆసుపత్రిలో మెరుగైన సేవలను అందించేలా కృషి సి చేస్తున్నామన్నారు . జోగిపేట పట్టణంలో ని 11, 12, 13, 15, 16, 18, 17, 14 వ వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా విస్తృతంగా పాదయాత్రగా వెళ్లి ఇంటింటి ప్రచారం నిర్వహించారు ..
ప్రచార కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య , శేరి జగమ్మోహన్ రెడ్డి , సురేందర్ గౌడ్ ,నావీజ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి . కృష్ణారెడ్డి , పార్టీ పరిశీలకులు కైలాష్ కుమార్ లు , పార్టీ ముఖ్య నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గోన్నారు .

# నర్సాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నుండి 14వ వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న

- దుర్గప్పగారి సరళ ఆంజనేయులును భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారంలో పాల్గొన్న
- మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి
- వెల్దుర్తి మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 7**

మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీలో 14 వ వార్డు నుండీ పోటీచేస్తున్న దుర్గాప్పగారి సరళ ఆంజనేయులుగారి విజయం కోసం జిల్లా సీనియర్ నాయకులు హనుమన్నగారి నరేందర్ రెడ్డి వెల్దుర్తి మండలమాజీ మండల పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి అందుగుల పల్లి సర్పంచ్ యాదుల్ కిష్టగౌడ్ దుర్గ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ప్రచారం నీవహించారు ఈ సందర్భంగా జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వలనే తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలు ఆలస్యంగా నిర్వహించడం జరిగిందని 10 సంవత్సరాల పాలనలో చేయలేని పనులు తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో ఎదురులేని విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలోని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఉన్నారని ప్రతిపక్ష నాయకులు 10



సంవత్సరాల పరిపాలనను పందికొక్కులగా పరిపాలన సాగించడమేకాకుండా ఇది నా సొత్తు అది నీ సొత్తుఅంటూ తెలంగాణ రాష్ట్రంలో భూ కబ్జాలు చేయడమే కాకుండా ఎన్నో అక్రమ దందాలను నిర్వహించుకుంటూ పరిపాలన సాధించారే తప్ప తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని సంక్షోపంతో చేయలేని వారి పరిపాలన అని వారు మనిపద్దారుమూడు సంవత్సరాల నుండి ఎంతో తెలంగాణ రాష్ట్ర ని అభివృద్ధి చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేసుకుంటూ వారు పొద్దు గడపడమే తప్ప ఏమి చేయలేని పరిస్థితిలో ఏమి చేస్తున్నామని ఆలోచన లేకుండా వారి మతి గతులు స్థితులు తప్పుతున్నాయి వారు అధికారంలో ఉన్నప్పుడే ఏమి చేయలేని పరిస్థితులు ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి వాగ్దానాలను నెరవేరుస్తున్నారనే అసూయతోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై లేనిపోనిఆరోపణలు చేస్తున్నారనేతప్ప వారు చేసింది ఏమీ లేదనిజరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి వారి పార్టీ నుండి నిలబడిన అభ్యర్థులను గెలిపించుకోవాలనే ఉద్దేశంతోనే ప్రచారాలను నిర్వహిస్తున్నారనిమున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి నిలబడిన ప్రతి ఒక్క కౌన్సిలర్ అభ్యర్థి గెలపొందడం తధ్యమని ఆయన జోష్యం చెప్పారు నర్సాపూర్ మున్సిపాలిటీ 14వ వార్డు నుండి పోటీ చేస్తున్న దుర్గాప్ప గారి సరళ ఆంజనేయులు గెలిపించాలని ప్రచారాన్ని నిర్వహించడం జరిగిందని ప్రతి ఇంటి గడపకు వెళితే ఎంతో బ్రహ్మరథంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలే చెపుతున్నారని గత పది సంవత్సరాల పరిపాలన లో ఎటువంటి అభివృద్ధి చెందలేదని ప్రజలే వారికి తెలియజేస్తున్నారని మునుముందు రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లి ప్రయత్నంలోనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని వారు తెలియజేశారు నర్సాపూర్ మున్సిపాలిటీ 14వ వాడు నుండి కౌన్సిలర్ గా నిలబడిన దుర్గప్ప గారి సరళ ఆంజనేయులు గెలుపు ఖాయమని వారు తెలియజేశారు

# ఖనిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలించిన పెద్దపల్లి డీసీపీ




**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 07:**
మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డితో కలిసి అశోక్ నగర్, రమేష్ నగర్, చంద్ర శేఖర్, 7 ఎల్ఈపి, తదితర పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న భద్రతా చర్యలపై, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, సిబ్బంది కేటాయింపు వంటి అంశాలను డీసీపీ అధికారులతో చర్చించారు. పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా నిబంధనలు ఖచ్చితంగా పాటించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ కు వచ్చే ఓటర్లకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి...

- వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా..
- 28వ వార్డ్ బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి దాసి కుమారస్వామి



**భారతీయ వెలుగు - హుజురాబాద్:**
తనకు 28వ వార్డులో కౌన్సిలర్ గా ఒక అవకాశం ఇస్తే వార్డును ఆదర్శంగా తీర్చిదిద్ది చూపిస్తానని 28వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి దాసి కుమారస్వామి పేర్కొన్నారు. శనివారం 28వ వార్డులో మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. తాను ఎల్లప్పుడు వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. తన శక్తి మేరకు వార్డు ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్థానన్నారు. అందరిలో ఇంటిలో ఒక వాడిగా ఉంటానని, వార్డులో ఉన్న సమస్యలు సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో తనను ఆదరించి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

# సీతంపేట--మొట్లపల్లి గ్రామ శివారులో అర్ధరాత్రి దొంగల బీభత్సం

- రైతుల కరెంట్ మోటర్లే లక్ష్యంగా వరుస దొంగతనాలు
- భయాందోళనలో రైతులు
- ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

**భారతీయ వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట ఫిబ్రవరి 7**

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని సీతంపేట--మొట్లపల్లి గ్రామాల శివారులో నిన్న అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు రెచ్చిపోయారు. నిశ్శబ్దాన్ని అవకాశంగా మలుచుకున్న దొంగలు వ్యవసాయ పొలాల్లో ఏర్పాటు చేసిన రైతుల కరెంట్ మోటర్లను లక్ష్యంగా చేసుకుని వరుసగా దొంగతనాలకు పాల్పడ్డారు. రాత్రి పూట ఎవరూ లేని సమయాన్ని ఎంచుకుని పక్కా ప్లాన్‌తో మోటర్లను ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది. పంటలకు నీరు



అందించేందుకు కీలకమైన మోటర్లు దొంగతనానికి గురికావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులతో అప్పుల్లో కూరుకుపోయిన రైతులకు ఈ ఘటన మరింత ఆర్థిక భారం మోపిందని వాపోతున్నారు. ఉదయం పొలాలకు వెళ్లిన రైతులు మోటర్లు కనిపించకపోవడంతో ఒక్కసారిగా అవాక్కయ్యారు. పలు పొలాల్లో మోటర్లు కనిపించకపోవడంతో విషయం గ్రామమంతా వ్యాపించి తీవ్ర కలకలం రేగింది. వెంటనే బాధిత రైతులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. రైతుల ఫిర్యాదు మేరకు ఎస్సై ఎం. క్రాంతి కుమార్ గారు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. దొంగతనం జరిగిన ప్రాంతాలను పరిశీలించి సంబంధిత ఆధారాలు సేకరించారు. అనంతరం కేసు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి అధికారికంగా దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, దొంగల ఆచూకీ గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయని, సమీప గ్రామాలు, ప్రధాన రహదారులపై నిఘా పెంచినట్లు తెలిపారు. అలాగే పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తూ, గతంలో ఇలాంటి ఘటనలకు పాల్పడిన నిందితులపై దృష్టి సారించినట్లు వెల్లడించారు. ఇటీవల గ్రామ శివారుల్లో దొంగతనాలు పెరుగుతుండటంతో రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. "పొలాల్లో కాపలా కాయలేక, ఇంట్లో నిద్రపోలేక ఇబ్బంది పడుతున్నాం" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో పోలీస్ పహారా పెంచాలని, దొంగతనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు మాత్రం దొంగలను త్వరలోనే పట్టుకుని చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇస్తున్నారు. ఈ ఘటనతో సీతంపేట--మొట్లపల్లి గ్రామాల శివారులో భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# మొదటి అంతస్తులో చెలరేగిన మంటలు

మంటల్లో కీలక పత్రాలు, కంప్యూటర్లు ఆగ్నికి ఆహుతి
సెంట్రల్ జోన్ డీసీపీ కె. శిల్పవల్లి వెల్లడి

హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో
ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో కీలక పత్రాలు మంటల్లో కాలిపోయినట్లు సమాచారం. అయితే ఈ అగ్నిప్రమాదానికి సంబంధించి.. హైదరాబాద్ పోలీస్ సెంట్రల్ జోన్ డీసీపీ కె. శిల్పవల్లి మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని ఆమె తెలిపారు. శనివారం ఉదయం 10:00 గంటలకు అగ్ని ప్రమాదంపై సమాచారం అందిందని డీసీపీ శిల్పవల్లి వివరించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగిందని చెప్పుకొచ్చారు. నేర పరిశోధనకు సంబంధించిన ఫైల్స్, ఎవిడెన్స్‌కు సంబంధించి ఈ ల్యాబ్ నుంచే ఆపరేషన్ జరుగుతుందని తెలిపారు. మంటల్లో కీలక ఫైల్స్ కాలిపోయిన విషయంపై ఇంకా స్పష్టత లేదన్నారు. మొదటి అంతస్తులో కంప్యూటర్స్ ఉంటాయని ఆమె వెల్లడించారు. 5 ఫైర్ ఇంజిన్‌ల సాయంతో మంటలను పూర్తిగా అదుపు చేశామని డీసీపీ తెలిపారు. ఈ కార్యాలయంలో పనిచేస్తున్న ఆఫీస్ బాయ్ మంటలను గమనించి సమాచారం అందించారని వివరించారు. ఆఫీస్ బాయ్ గమనించి వెంటనే మంటలార్పే ప్రయత్నం చేశారని అన్నారు. ఈ క్రమంలో అతను అస్వస్థతకు లోనయ్యారని.. వెంటనే 108లో ఆస్పత్రికి తరలించామని డీసీపీ తెలిపారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు నలుగురు ఉద్యోగులు లోపలే ఉన్నారన్నారు. మంటలు గమనించి వారు సురక్షితంగా బయటపడ్డారని ఆమె చెప్పారు. తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో మంటలు అదుపులోకి వచ్చాయని డీఎఫ్ఓ శ్రీ దాస్ తెలిపారు. మొదటి అంతస్తులోని వివిధ కేసులకు సంబంధించిన సీజ్డ్ ప్రాపర్టీ విభాగంలో అగ్నిప్రమాదం సంభవించిందన్నారు. చాలా విలువైన హార్డ్ డిస్కులు, డాక్యుమెంట్స్ అగ్నికి ఆహుతయ్యాయని వివరించారు. ఇవాళ ఉదయం 10:22 గంటలకు అగ్నిప్రమాదం గురించి సమాచారం అందిందని ఆయన అన్నారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నామని.. అప్పటికే మంటలు ఎగసి పడుతున్నాయని తెలిపారు. కెమికల్ ల్యాబ్ మెటీరియల్ మొత్తం రెండో అంతస్తులో ఉందని చెప్పుకొచ్చారు. అయితే రెండో అంతస్తుకు మంటలు వ్యాపించలేదన్నారు. మొదటి అంతస్తులో సెన్సిటివ్‌గా ఉన్న ఎ÷-లాస్టిక్ వస్తువుల కాలిపోయాయని వివరించారు. హార్డ్ డిస్కులు పూర్తిగా కాలిపోయాయా.. పాక్షికంగా కాలాయా.. అన్నది పరిశీలించాలని డీఎఫ్ఓ తెలిపారు.

# ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం

హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానాలు వ్యక్తం చేశారు. ఓటుకు నోటు కేసుకు సంబంధించిన వాయిస్ రికార్డింగ్‌లను, ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం పుట్టించిన తప్పుడు ఆధారాలను కప్పిపుచ్చడానికి చేసిన ప్రయత్నంగా కనిపిస్తుందని సందేహం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందించారు. కాగా, బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ కూడా ట్విట్టర్ వేదికగా స్పందించారు. మొత్తం ల్యాబ్ కాలిపోతుంది.. ఏ ఆధారాలు నాశనం చేశావు అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో శనివారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ల్యాబ్‌లోని మొదటి అంతస్తులో ఉన్న కంప్యూటర్ ల్యాబ్‌లో తొలుత మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా

# మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ ఆధ్వర్యంలో సాధారణ ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు మెగా శిక్షణ కార్యక్రమం

- రెండో దశ సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి : ఎన్నికల అధికారులు
- జమ్మికుంటలో ఎన్నికల అధికారుల అవగాహన సదస్సు ఘనంగా నిర్వహణలిలి

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 7**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో జరగనున్న రెండో దశ సాధారణ ఎన్నికలను ఎలాంటి లోపాలు లేకుండా, నిబంధనల ప్రకారం, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలనే లక్ష్యంతో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు విస్తృత స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జితేందర్ రెడ్డి, జిల్లా వ్యయ పరిశీలకులు మనోహర్ హాజరై అధికారులకు ఎన్నికల నిర్వహణపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా







అధికారులు మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ మొత్తం ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా తప్పనిసరిగా అమలవ్వాలని స్పష్టం చేశారు. పోలింగ్ రోజు ఉదయం నుంచి పోలింగ్ ముగిసే వరకూ ప్రతి క్షణం అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రత్యేకంగా ఈ శిక్షణలోపోలింగ్ కేంద్రాల ఏర్పాటుపోలింగ్ సిబ్బంది విధులు, బాధ్యతలు ఓటింగ్ యంత్రాల (ఇ వి ఎం, వి వి పి ఏ టీ) నిర్వహణ మాక్ పోలింగ్ విధానం ఓటింగ్ సమయంలో తలెత్తే సమస్యలకు పరిష్కార మార్గాలు ఓటర్లకు కల్పించాల్సిన కనీస సౌకర్యాలు వృద్ధులు, దివ్యాంగులు, మహిళా ఓటర్లకు ప్రత్యేక సదుపాయాలు ఎన్నికల వ్యయ నియంత్రణ నిబంధనలు కోడ్ ఆఫ్ కండక్ట్ కఠినంగా అమలు వంటి అంశాలపై సవివరంగా వివరించారు. మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ, ప్రిసైడింగ్ అధికారులే ఎన్నికల విజయానికి మూలస్తంభాలని, వారి బాధ్యతాయుతమైన పని వల్లే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల విశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సౌకర్యాలు మున్సిపాలిటీ తరపున కల్పిస్తామని, ఎలాంటి సమస్యలు ఎదురైనా మున్సిపల్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, రెండో దశ సాధారణ ఎన్నికలు జిల్లాకు ఎంతో ప్రతిష్ఠాత్మకమైనవని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంతంగా జరగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా వ్యయ పరిశీలకులు మనోహర్ మాట్లాడుతూ, ఎన్నికల వ్యయ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిబంధనలకు విరుద్ధంగా జరిగే ఖర్చులు, ప్రలోభాలకు అవకాశం ఇవ్వకుండా కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, రఫీ,తో పాటు ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, ఇతర మున్సిపల్ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ శిక్షణతో అధికారులు ఎన్నికల విధులపై పూర్తి అవగాహనతో పాటు బాధ్యతాభావం మరింత పెరిగిందని పాల్గొన్న అధికారులు అభిప్రాయపడ్డారు. జమ్మికుంట మున్సిపాలిటీలో జరగనున్న రెండో దశ సాధారణ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా, ప్రజాస్వామ్య స్ఫూర్తికి అనుగుణంగా జరగనున్నాయనే విశ్వాసం వ్యక్తమవుతోంది.

# అగ్ని ప్రమాదానికి గురైన ట్రావెల్స్ బస్సు డ్రైవర్ అప్రమత్తతో తప్పిన ముప్ప

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం ఉదయం ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదానికి గురైంది. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్న ఈ బస్సులో ఒక్కసారిగా వెనుక భాగంలో మంటలు వ్యాపించాయి. బస్సు వెనుక నుంచి పొగలు, మంటలు రావడాన్ని గమనించిన డ్రైవర్.. వెంటనే అప్రమత్తమయ్యాడు. పరిస్థితి ప్రమాదకరంగా మారుతున్నట్లు అర్థం చేసుకున్న డ్రైవర్.. బస్సును రోడ్డు పక్కకు ఆపి, అందులో ఉన్న ప్రయాణికులను తక్షణమే కిందకు దించాడు. అప్పటికే మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. అయితే, బస్సులో ప్రయాణిస్తున్న మొత్తం 39 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది. ఎవరికీ గాయాలు కాలేదని సమాచారం. డ్రైవర్ తీసుకున్న వేగవంతమైన నిర్ణయం వల్లే పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన కాసేపటిలోనే బస్సు మొత్తం మంటల్లో చిక్కుకుంది. క్షణాల తేడాతో ప్రయాణికులంతా ప్రాణాలతో బయటపడ్డారు. బస్సు దగ్ధమవడంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. ట్రాఫిక్‌ను పోలీసులు క్లియర్ చేస్తున్నారు. సమాచారం అందుకున్న ÷ర్ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. పోలీసులు ఈ ఘటనపై విచారణ చేపట్టారు. బస్సు వెనుక భాగంలో ఉన్న ఇంజిన్ లేదా వైర్లలో తలెత్తిన సాంకేతిక లోపమే అగ్నిప్రమాదానికి కారణమై ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది

భారతీయ వెలుగు
ఆదివారం ఫిబ్రవరి 8, 2026

# నేను రోజూ పాలిచ్చే ఆవును.. కాపాడుకోండి :జగ్గారెడ్డి

**సంగారెడ్డి మున్సిపాలిటీలోని 38 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోండి.. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి వార్డుకు రూ. 8 కోట్ల చొప్పున రూ. 300 కోట్లతో సంగారెడ్డి పట్టణాన్ని అభివృద్ధి చేస్తా**

**నేను ఎమ్మెల్యేగా లేకున్నా మీ పనులు చేయిస్తున్నాను.. ఇక ముందు కూడా చేపిస్తాన ని**

**5500 మందికి గతంలో ఇళ్ల స్థలాలు సర్టిఫికెట్లు ఇచ్చిన.. స్థలాలు లేని వారికి కూడా 80 గజాల చొప్పున ఇప్పిస్తాఅని జగ్గారెడ్డి తెలిపారు**

**హైదరాబాద్ ఫిబ్రవరి 7 భారతీయ వెలుగు**

ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితోనూ మాట్లా డినా నని రాహుల్ గాంధీ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి పథకాలన్నీ అమలు చేస్తున్నా మని చెప్పారు 15 వేల మంది సంగారెడ్డి పట్టణ ప్రజలతో ముఖాముఖి సభ నిర్వహించి నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఫ్రీ బస్సులో మహిళలు ప్రయాణం చేస్తున్నార ని పేర్కొన్నారు 60 సీట్లు ఉన్న బస్సులో 100 మంది మహిళలు ఎక్కితే గొడవలు కావా..?ప్రతిపక్షాలు దీన్ని కావాలని రాద్ధాంతం చేస్తున్నాయ ని అన్నారు ప్రస్తుతం కాంగ్రెస్ పరిస్థితి బియ్యం తక్కువ ఉన్నా తినేవాళ్ళు ఎక్కువగా ఉన్నట్టు ఉంది ని ఆర్థిక పరిస్థితి బాగలేకున్నా మెల్లమెల్లగా అన్ని పథకాలు అమలు చేస్తున్నాం అని తెలిపారు రాహుల్ గాంధీ నాయకత్వంలో ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్లు ఇలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం అని





సంగారెడ్డి మున్సిపాలిటీలో 38 వార్డుల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండ ని అన్నారు గెలిచిన కాంగ్రెస్ కౌన్సిలర్ల వార్డు ల్లో సీఎం రేవంత్ తో మాట్లాడి అన్ని పనులు చేయిస్తా అని అన్నారు ఒక్కో వార్డుకు 8 కోట్ల రూపాయలు మంజూరు చేయిస్తాజగ్గారెడ్డి మాటంటే మాటే అని చెప్పారు సంగారెడ్డిలో అన్ని వార్డులు గెలిస్తే 300 కోట్లు తీసుకువస్తా2013లో 5500 మందికి ఇంటి స్థలాలు ఇచ్చాన ని వివరించారు కానీ పదేళ్లు దీ=ా ప్రభుత్వం పొజిషన్ ఇవ్వలేద ని నేను ఇప్పుడు ఎమ్మెల్యేగా లేకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంద ని అన్నారు 5500 మందితో పాటు కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటి స్థలాలు ఇప్పుస్తా అని ఎమ్మెల్యేగా లేకున్నా సంగారెడ్డి ప్రజలకు పనులు చేపిస్తానా భార్య నిర్మలా సంగారెడ్డిలో పర్యటిస్తుంద ని పేర్కొన్నారు నిర్మల సంగారెడ్డి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తుంద ని నేను



తెలంగాణ మొత్తం తిరుగుతామీకు రోజు పాలిచ్చే ఆవు కావాలా..? ఐదేళ్లకోసారి పాలిచ్చే ఆవు కావాలా..? మీరే తేల్చుకోండ ని తెలిపారు అప్పుడప్పుడు ఆవుకు మేత దొరక్కపోతే పాలివ్వద ని నేను కూడా అంతే నా దగ్గర మేత లేకపోతే పాలు ఇవ్వనుఈ మున్సిపల్ ఎన్నికలు అత్త కోడళ్ల తీరు ఉంద ని అన్నారు తాళం అత్తకి ఇచ్చి కోడలిని వంట చేయమంటే ఎలా చేస్తుంది సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో వేరే పార్టీ అభ్యర్థులను గెలిపించి నన్ను పనులు చేయమంటే ఎలా చేస్తానేను సదాశివపేటలో మహిళకు లక్ష రూపాయలు సహాయం చేస్తే నాపై ఎన్నికల కమిషన్ కి బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశార ని

నేను రోజు పాలిచ్చే అవును కాబట్టి అలానే చేస్తా అన్నారు

# ట్రాఫిక్ మార్షల్స్ కు 1 లక్ష ప్రమాద బీమా --- సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్

**హైదరాబాద్ ఫిబ్రవరి 7 భారతీయ వెలుగు**

ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ భద్రతకు పెద్దపీట వేస్తూ సైబరాబాద్ పోలీసులు పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ అందరికీ ?1 లక్ష ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., ప్రకటించారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) ఆధ్వర్యంలో, స్కోర్ 10 సంస్థ ఆర్థిక సహకారంతో ఇన్సూరెన్స్/బీమా సౌకర్యం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. గురువారం రోజు సైబరాబాద్ ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రాఫిక్ మార్షల్స్ కు ఇన్సూరెన్స్ కార్డులను సీపీ అందజేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనల అమలులో ట్రాఫిక్ మార్షల్స్




పోలీసులతో సమానంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా వారికి చట్టబద్ధమైన అధికారాలు, అధికారిక గుర్తింపు కల్పించామన్నారు. ట్రాఫిక్ లో విధులు నిర్వర్తిస్తున్న మార్షల్స్కు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆర్థిక భరోసా కల్పించాలానే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. బీమాతో పాటు మార్షల్స్ కు ప్రాథమిక చట్టపరమైన అంశాలు, "నో హాంకింగ్" వంటి అంశాలపై శిక్షణ నిర్వహిస్తామన్నారు.

స్కోర్ 10 చైర్మన్ నారాయణ స్వరూప్ మాట్లాడుతూ.. సైబరాబాద్ ట్రాఫిక్ మార్షల్స్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడిన సంఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. సామాజిక బాధ్యతతో ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ రక్షణకు తమ సంస్థ స్కోర్ 10 తరుపున బీమా సౌకర్యం కల్పించడం సంతోషమన్నారు.

మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా భద్రతను కాపాడడంలో ట్రాఫిక్ మార్షల్స్ పోలీస్ సిబ్బందితో సమానంగా అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి రంజన్ రతన్ కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఏడీసీపీ హనుమంతరావు, ఎస్‌సీఎస్‌సీ సీఈఓ నవేద్ ఖాన్ ట్రాఫిక్ మార్షల్స్ పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీసు శాఖ సమాచార వారధి 'సురక్ష' : ఆన్‌లైన్ డైలీ వంద రోజుల వేడుకలో బి .శివధర్ రెడ్డి

**హైదరాబాద్ : ఫిబ్రవరి 7: భారతీయ వెలుగు**

తెలంగాణ పోలీస్ శాఖ అధికారిక గొంతుకగా, సిబ్బందికి సమాచార వారధిగా సేవలందిస్తున్న 'సురక్ష' ఆన్‌లైన్ డైలీ సరికొత్త మైలురాయిని అధిగమించింది. విజయవంతంగా వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం డిజిపి కార్యాలయంలో శతదినోత్సవ వేడుకల జరిగింది. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ బి.శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, ఈ వంద రోజుల ప్రయాణంలో కృషి చేసిన సురక్ష ఎడిటర్ డాక్టర్ ఎం.రమేష్ మరియు బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా 'సురక్ష' ప్రత్యేక సంచికను డిజిపి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి 'సురక్ష' పత్రిక చీఫ్ ఎడిటర్ గా ఉన్న డిజిపి బి.శివధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... తాను స్వయంగా ప్రారంభించిన సురక్ష ఆన్‌లైన్ డైలీ, వంద రోజుల వేడుకలోనూ పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. గతంలో మాసపత్రికగా ఉన్న సురక్ష వృత్తిపరమైన మెళకువలను అందించేదనీ , ఇప్పుడు డిజిటల్ రూపంలో ప్రతిరోజూ వేల సంఖ్యలో ఉన్న సిబ్బందికి చెరువవుతుందన్నారు. సురక్ష పత్రిక



మాత్రమే కాదు, మన శాఖ సమాచార వారధి అని , సమాచార మార్పిడిలో దీన్ని మరింత పటిష్టం చేయాల్సి ఉందన్నారు. దశాబ్దాల అనుభవం ఉన్న రిటైర్డ్ పోలీస్ అధికారుల , సిబ్బంది సలహాలను ప్రచురించడం ద్వారా, విధుల్లోకి కొత్తగా వస్తున్న యువ పోలీసులకు ఇది ఒక దిక్సూచిలా ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సురక్ష ఆన్లైన్ డైలీ ప్రారంభించిన అనంతరం ఈ 100 రోజుల ప్రయాణంలో ఏ రకమైన అనుభవాలు ఎదురయ్యాయని డిజిపి అడిగి తెలుసుకున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ , సురక్ష ఎడిటర్ డాక్టర్ ఎం.రమేష్ మాట్లాడుతూ పత్రిక భవిష్యత్తు ప్రణాళికలను వెల్లడించారు. శాఖలో అహర్నిశలు శ్రమిస్తున్న సిబ్బంది సేవలను గుర్తించడం, వారి మధ్య సమన్వయాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ డైలీని తెచ్చామని , గత కొన్ని సంవత్సరాల నాటి సంకల్పం నేడు వంద రోజుల ప్రయాణానికి దోహద పడిందన్నారు. .త్వరలోనే 'సురక్ష'ను సాధారణ దినపత్రికల తరహాలో అన్ని హంగులతో పూర్తిస్థాయి పత్రికగా తీర్చిదిద్దాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. డిజిపి సూచనల మేరకు సమాచార వారధిగా ఉన్న సురక్ష పత్రికలో మెరుగైన మార్పులు తీసుకువస్తామన్నారు.వంద రోజుల వేడుకలో భాగంగా 'సురక్ష'ను ప్రతి రోజు పాఠకుల ముందుకు తీసుకురావడంలో కృషి చేసిన నాంపల్లి శ్రీనివాస్‌ను డిజిపి సన్మానించారు. అనంతరం రాష్ట్రంలోని వివిధ యూనిట్లలో పనిచేస్తున్న పిఆర్ఓ లకు రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పోలీస్ పి ఆర్ ఓ లు ఆన్‌లైన్ డైలీ రాకతో క్షేత్రస్థాయిలో తమకు కలిగిన అనుభవాలను పంచుకున్నారు.

# సైకిల్‌పై మంత్రి జూపల్లి వినూత్న ప్రచారం

**శారీరక శ్రమ--ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన**

**హైదరాబాద్ ఫిబ్రవరి 7:భారతీయ వెలుగు**



కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రా పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వినూత్న కార్యక్రమంతో ప్రజల దృష్టిని ఆకర్షించారు. సైకిల్‌పై పట్టణ వీధుల వెంట తిరుగుతూ స శారీరక శ్రమ, మానసిక ఉల్లాసం, ఆరోగ్యకర జీవనశైలి ప్రాధాన్యతను గురించి ప్రజలకు సందేశాన్ని ఇచ్చారు. నేటి ఆధునిక జీవనశైలిలో వాహనాలపై అధిక ఆధారపడటం వల్ల శారీరక శ్రమ తగ్గి, అనేక రకాల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో సైకిల్ ప్రయాణం వంటి సాధారణ అలవాట్లు శరీర దృఢత్వంతో పాటు మనసుకు ఆనందాన్ని అందిస్తాయని తెలిపారు.సైకిల్ వినియోగం ఆరోగ్యానికి మేలు చేయడమే కాకుండా, కాలుష్య నియంత్రణకు, పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని మంత్రి అన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో సాధ్యమైనంతవరకు సైకిల్‌ను వినియోగించాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, యువత, రైతులు తమ దైనందిన జీవితంలో సైకిల్ వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. మంత్రి చేపట్టిన ఈ వినూత్న ప్రచారానికి పట్టణ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

# 'కన్విక్షన్ల శాతాన్ని పెంచాలి'



**- సైబరాబాద్ పోలీస్ 'రివార్డ్ మేళా'లో సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపిఎస్.,**

**- ఉత్తమ పనితీరు కనబరిచిన 64 మందికి రివార్డులు**

**హైదరాబాద్ ఫిబ్రవరి 07: భారతీయ వెలుగు**

క్రిమినల్ కేసుల్లో సరైన ఆధారాలతో నేరాన్ని నిరూపించి, దోషులకు శిక్ష పడేలా చేసినప్పుడే బాధితులకు నిజమైన న్యాయం జరుగుతుందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం గచ్చిబౌలిలోని కమిషనరేట్ కార్యాలయంలో 2025-26 సంవత్సరానికి గాను 'రివార్డ్ మేళా' నిర్వహించారు. ఈ సందర్భంగా నేర నిరూపణలో కీలక పాత్ర పోషించిన పోలీస్ అధికారులు, ప్రాసిక్యూటర్లను ఆయన అభినందించి రివార్డులు అందజేశారు.గత ఏడాది అక్టోబరు 1 నుంచి ఈ ఏడాది జనవరి 31 వరకు మొత్తం 12 కీలక కేసుల్లో నిందితులకు ఏడేళ్లు అంతకంటే ఎక్కువ కాలం జైలు శిక్షలు పడ్డాయని సీపీ తెలిపారు. ఇందులో కీలక పాత్ర పోషించిన 15 మంది పీపీ/ఏపీపీలు, 17 మంది విచారణాధికారులు (×ాలు), 19 మంది కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లు, 13 మంది లైజన్ ఆఫీసర్లు.. ఇలా మొత్తం 64 మందికి సీపీ ప్రశంసా పత్రాలు, రివార్డులు అందజేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. "ముఖ్యంగా పోక్సో హత్యలు, ఆర్థిక నేరాలు, చైన్ స్నాచింగ్ వంటి తీవ్రమైన కేసుల్లో శిక్షా శాతం మరింత పెరగాలి. దర్యాప్తులో శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలు కీలక పాత్ర పోషిస్తాయి. చిన్న పొరపాటు జరిగినా కేసు బలహీనపడే ప్రమాదం ఉంది కాబట్టి, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి. పది, ఇరవై ఏళ్ల శిక్షలు లేదా జీవిత ఖైదు పడిందంటే అది దర్యాప్తు, ప్రాసిక్యూషన్ బృందాల సమష్టి కృషి ఫలితమే" అని కొనియాడారు. కేసుల పురోగతిపై జోనల్ డీసీపీలు ప్రతి నెలా పీపీలతో సమీక్షా సమావేశాలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు.

డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పోలీస్ శాఖ, ప్రాసిక్యూషన్ విభాగం మధ్య సమన్వయం ఉన్నప్పుడే నేరస్తులకు శిక్షలు పడతాయని తెలిపారు. నిజాయితీగా పనిచేసి బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ శ్రీమతి పి. మంజులా దేవి, డీసీపీలు శ్రీనివాస్, రితిరాజ్, శేషాద్రిని రెడ్డి, టి. అన్నపూర్ణ, ముత్యం రెడ్డి, వై.వి.ఎస్. సుధీంద్ర, శోభన్ కుమార్, రంజన్ రతన్ కుమార్, సృజన కర్నం, సంజీవ్ ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యంగా అవగాహన కార్యక్రమం

**●పాల్గొన్న జీసీడీవో ఎస్. సునీత గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్**







ఎల్కతుర్తి మండలం వల్భాపుర్ గ్రామంలో బాలికా సాధికారత కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వల్భపూర్‌లో బాల్య వివాహాలు నిషేధం అనే అంశంపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీసీడీవో ఎస్. సునీత, గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థినులు, తల్లిదండ్రులు, గ్రామస్తులకు కీలక సందేశాలు అందించారు. ఈ సందర్భంగా జీసీడీవో ఎస్. సునీత మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలికల శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. బాల్య వివాహాల కారణంగా బాలికల విద్య అర్ధాంతరంగా నిలిచిపోవడం, ఆరోగ్య సమస్యలు, కుటుంబ బాధ్యతల భారం పెరగడం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాల నిరోధక చట్టం--2006 ప్రకారం నేరస్థులకు కఠిన శిక్షలు విధించబడతాయని స్పష్టంచేశారు. ఎలాంటి బాల్య వివాహాల సమాచారం లభించినా వెంటనే సంబంధిత అధికారులకు తెలియ జేయాలని కోరారు.

గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్ మాట్లాడుతూ బాలికల విద్యే గ్రామాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ప్రతి బాలిక చదువులో కొనసాగి, స్వయం ఆధారంగా ఎదగాల్సిన అవసరం ఉందని, బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామస్థులంతా కలిసి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తూ బాల్య వివాహాల నివారణకు సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు బాల్య వివాహాల దుష్పరిణామాలపై వివరాలు తెలియజేస్తూ, విద్యను కొనసాగించటం ద్వారా మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చని సూచించారు. విద్యార్థినులు తమ సందేహాలను అతిథులను అడిగి, చట్టపరమైన అంశాలపై అవగాహన పొందారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దేవరకొండ మున్సిపాలిటీలో





**●కాంగ్రెస్ విజయం ఖాయం**
**●అభివృద్ధి, సంక్షేమం, ప్రజల గౌరవం**
**●కాంగ్రెస్ పాలనతోనే సాధ్యం**
**●ప్రజల నమ్మకమే మా బలం**
**●ప్రజల ఆశయాలే మా మార్గదర్శకం**

రాష్ట్ర మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా నేడు దేవరకొండ పట్టణంలోని 20వ,15వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పున్న శైలజ వెంకటేశ్వర్లు, జువేరియా తబస్సుం గెలుపును ఆకాంక్షిస్తూ,స్థానిక నాయకులు, డీసీసీ. జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత గారితో కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి,ఎన్నికల నమునా బ్యాలెట్ లోమీఅమూల్యమైన.ఓటు హస్తం గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, దేవరకొండ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల విస్తరణ, రహదారుల అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజ్, పారిశుద్ధ్యం వంటి అంశాలపై స్పష్టమైన హామీలు ఇచ్చారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వార్డులో సమగ్ర అభివృద్ధిని సాధిస్తుందని, ప్రజల ఆశీర్వాదంతో మరింత బలంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజల నుంచి లభిస్తున్న విశేష స్పందన, ఆదరణ ఈ ప్రచారానికి మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయి.

అనంతరం దేవరకొండ పట్టణంలోని విష్ణు కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన పద్మశాలి సంఘం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యవహారాలలో జోక్యం పేరుతో సర్పంచ్ శాంతమ్మ సస్పెండ్ చేయడం సరైనది కాదు

### :సమాచార హక్కు సేవా సొసైటీ.ఫౌండర్ నేషనల్ ప్రెసిడెంట్ కే. బాబురామ్

**●సర్పంచ్ శాంతమ్మ విషయంలో పునఃసమీక్ష చేయాలి**



శంకర్‌పల్లి మండలం, మోకీళ్ల తండా ప్రజల తరఫున ప్రజలే నేరుగా ఎన్నుకున్న సర్పంచ్ శాంతమ్మను "ప్రభుత్వ వ్యవహారాలలో జోక్యం" అనే కారణంతో సస్పెండ్ చేయడం అత్యంత అన్యాయమని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ.సమాచార హక్కు సేవా సొసైటీ.ఫౌండర్ ఉ నేషనల్ ప్రెసిడెంట్ కే. బాబురామ్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సర్పంచ్ శాంతమ్మ ఏదైనా తప్పు చేసి ఉంటే, ముందుగా మందలించి, మార్గదర్శనం చేసి ఉంటే సరిపోయేదని, రెండు నెలలు కూడా గడవక ముందే సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు నమ్మకంతో ఎన్నుకున్న మహిళా ప్రజాప్రతినిధిపై ఈ స్థాయిలో చర్యలు తీసుకోవడం అమాయక ప్రజల మనోభావాలను దెబ్బతీస్తుందని తెలిపారు.

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకోవాలని, ప్రజలపై మరియు వారి నాయకత్వంపై దూకుడుగా వ్యవహరించకుండా మానవతా దృక్పథంతో ఆలోచించడం అవసరమని ఆయన కోరారు. ప్రజల మద్దతుతో గెలిచిన సర్పంచ్‌లను చిన్నపాటి కారణాలతో సస్పెండ్ చేస్తూ పోతే, రాష్ట్రంలో ఒక్క సర్పంచ్ కూడా ధైర్యంగా పనిచేయలేని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ, పట్టు విడుపులతో ముందుకు వెళ్లాలని, తప్పు జరిగితే మందలించడం వరకు పరిమితం కావాలని, కానీ ఈ రకంగా సస్పెన్షన్‌లకు పాల్పడకూడదని స్పష్టం చేస్తూ, ఈ మొత్తం అంశంపై తక్షణమే పునఃసమీక్ష చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## జోరందుకున్న కాంగ్రెస్ పార్టీ 17 వార్డు అభ్యర్థి యేకుల కరుణాకర్ ప్రచారం



దేవరకొండ మున్సిపాలిటీ 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యేకుల కరుణాకర్ గెలుపుకోసం ఇంటింటా ప్రచార నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి,గుర్రపుతండ సర్పంచ్ రామావత్ సేవ నాయక్,కొత్తబావి,చెన్నారం కంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థులు పిల్లి కృష్ణ యాదవ్, రామావత్ మోహన్ నాయక్ చింతకుంట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యేకుల సురేష్,సి ఏ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గుండాల రాజేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ యోధులు....

# ఆ...నలుగురు పోరాట యోధులు

**● మధిర మున్సిపల్ ఎన్నికలలో ఎంతోమంది ఉన్నా.... ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న ఆ నలుగురు**



పాటిబండ్ల సత్యం బాబుస్నేహశీలి, అందరివాడు, అజాతశత్రువుగా ఆదరణ గలిగిన నేతగా.. పదవులు ఉన్నా లేకున్నా పార్టీ కోసం పనిచేసే నాయకుడు సత్యంబాబుగతంలో రైల్వే బోర్డు మెంబర్ గా, శివాలయం కమిటీ చైర్మన్ గా పదవికి వన్నెతెచ్చిన నాయకుడు విద్యావంతుడుగా, విషయ పరిజ్ఞానం ఉండి, కొన్ని సందర్భాల్లో ట్రబుల్ షూటర్ గా ,కాంగ్రెస్ పార్టీ కోసం గ్రూపులు, వర్గాలకు అతీతంగా పనిచేసే నాయకుడు, సత్యం బాబుమధిర మున్సిపాలిటీ ఎన్నికలలో 2,3,9 మరియు 10డివిజన్లో బాధ్యతగా పనిచేస్తూ కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తున్న లియోధుడు సత్యంబాబు

### కర్లపూడి వాసు

నివాసం ఎక్కడైనా.. సవాసం మాత్రం మదిరే అంటూ.. ఏ ఎన్నికల వచ్చినా క్రియాశీలకంగా పని చేస్తూ గెలుపు కోసం కృషి చేసే నాయకుడు.. వారి గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం.. మధిరలో కృష్ణ మందిర అభివృద్ధి కోసం కృషి చేస్తూ.. అవకాశం వస్తే సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సుల కోసం. వారి సేవకి అంకితం కావాలని, పదవులు ఉన్నా లేకున్నా చెప్పిన పని చేసే నాయకుడిగా అనతి కాలంలో నాయకుని మనల్ని పొందుతున్న వ్యక్తిగా కర్లపూడి వాసు

మధిర మున్సిపాలిటీ ఎన్నికలలో 4,13,14, మరియు 22డివిజన్ల పై పూర్తిస్థాయి పరిచయాలు ఉండి గెలుపు కోసం కృషి చేస్తున్న యోధుడు కర్లపూడి వాసు

### తన్నీరు రామకృష్ణ

సూర్యుడు ఉదయించక ముందే తన ప్రయాణాన్ని ప్రారంభించి నిద్రపోతున్న కార్యకర్తలను మేలుకొలుపుతూ నిత్యం కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం... ఈ ఎన్నికల్లో అవకాశం రాకపోయినప్పటికీ చింతించకుండా సలహాలు సూచనలు అందిస్తూ సేవలందిస్తున్న యోధుడు తన్నీరుమదిర మున్సిపాలిటీ ఎన్నికలలో 19,20,21 మరియు 8 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తున్న యోధుడు తన్నీరు రామకృష్ణ

### కరివేద సుధాకర్

తను ఎక్కడ ఉంటే అక్కడ విజయం సాధించాలని, నిత్యం పోరాటం చేస్తూ, చుట్టుపక్కల వారిని చేతనే పరుస్తూ, పనిచేసే అవకాశం వస్తే వదిలి పెట్టని వ్యక్తిగా విద్యార్థి దశ నుండి రకరకాలుగా రూపాంతరం చెందుతూ అనతి కాలంలోనే కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న యోధుడు సుధాకర్‌మధిర మున్సిపాలిటీలో 15,16,17 మరియు 18డివిజన్లో తనకున్న పరిచయాలను తనకున్న స్నేహితులను రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసే విధంగా ప్రయత్నం చేస్తున్న మరొక యోధుడు కరివేద సుధాకర్‌కమ్మ సామాజిక వర్గంనుండి కష్టపడుతూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్న ఈ నలుగురు యోధుల కష్టం ఊరకే పోదు. ఎప్పటికో ఒకప్పుడు ఉన్నత స్థాయిలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఈనెల 9న డిండిలో అప్రెంటిస్ మేళా




నాగర్ కర్నూల్ జిల్లా మరియు నల్లగొండ జిల్లా డిండి మండల పరిసర ప్రాంత ఐటిఐ చదువుకున్న యువతి,యువకులకు డిండి ప్రభుత్వ ఐటిఐలో ఈనెల 9వ తారీఖున ఉదయం 10 గంటలకు ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా నిర్వహిస్తున్నట్లు డిండి ఐటిఐ ప్రిన్సిపాల్ వీరవల్లి రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.18 సంవత్సరాల పైబడిన ఐటిఐ చదువుకున్న అభ్యర్థులు,నిరుద్యోగులు ఈ అప్రెంటిస్ మేళాలో పాల్గొనాలని సూచించారు.పలు గుర్తింపు పొందిన కంపెనీలు ఈ అప్రెంటిస్ మేళాలో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.మేళాలో ఎంపికై అప్రెంటీస్ చేయు అభ్యర్థులకు అప్రెంటిస్ యాక్ట్ ప్రకారం స్టైఫండ్ పొందే అవకాశం ఉంటదన్నారు.మేళాలో పాల్గొనే అభ్యర్థులు వారి అప్రెంటిస్ రిజిస్ట్రేషన్ ప్రొఫైల్,సర్టిఫికెట్స్ జిరాక్స్ సెట్ తీసుకురావాలని,వివరాల కొరకు 9705182677 మొబైల్ నెంబర్ ను సంప్రదించాలన్నారు.

## బిఆర్ఎస్, మిత్రపక్షంతోనే పట్టణ అభివృద్ధి,సమస్యల పరిస్కారం



**●నిత్యం ప్రజలతో ఉండే బిఆర్ఎస్,సిపిఐ,సిపిఎం అభ్యర్థుల విజయంతోనే మధిర అభివృద్ధి**

బిఆర్ఎస్ నేత వేల్పుల శివ

మధిర : బిఆర్ఎస్ ఆ పార్టీ మిత్రపక్షం సిపిఐ,సిపిఎం ప్రజా ప్రతినిధులతోని మధిర పట్టణ అభివృద్ధి,సమస్యల పరిస్కారం సాధ్యమవుతుందని బిఆర్ఎస్ నేత వేల్పుల శివ అన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 20వ వార్డు సిపిఐ,సిపిఎం బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థి తన సతీమణి రామాల కవిత గెలుపును కాంక్షిస్తూ వేల్పుల శివ వార్డులో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా వేల్పుల శివ మాట్లాడుతూ, విద్యావంతురాలైన రామాల కవితని వార్డు ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు.కవితను గెలిపిస్తే 20 వార్డులో ప్రజా సమస్యలను ముందస్తుగానే గుర్తించి పరిష్కరించామని,ప్రధానంగా వివిధ పథకాల్లో రోడ్లు, డ్రైన్లు,వీధి దీపాలు,పెన్షన్ల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.నిత్యం ప్రజలతో మమేకమై ఉండే బీఆర్ఎస్, సిపిఐ,సిపిఎం కూటమికి ప్రజా సమస్యలపై ఎక్కువ అవగాహన ఉంటుందని అలాంటిది మన అభ్యర్థులే కౌన్సిలర్ గా ఉంటే ప్రజలకి మేలు జరుగుతుందన్నారు.రామాల కవిత ఎన్నికల గుర్తు కారు గుర్తు అని మీ అమూల్యమైన ఓటు ముద్ర కారు గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## 20వ వార్డు స్వతంత్ర అభ్యర్థి చింతకాయల రాము గోల్డ్ రింగు గుర్తుకిఓటు వేసిగెలిపిద్దాం



ఎన్నికల ప్రచార పత్రిక ప్రకటనస్వతంత్ర అభ్యర్థి చింతకాయల రాము గారు, రింగ్ (??) గుర్తుతో వార్డు అభివృద్ధి లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని, పారదర్శకంగా సేవ చేయడం, ప్రతి ఇంటి అభివృద్ధి కోసం కృషి చేయడం మా ప్రధాన ఉద్దేశ్యం.ఇప్పటి వరకు ప్రజలతో కలిసి చేసిన సేవలను కొనసాగిస్తూ, రాబోయే రోజుల్లో మరింత బాధ్యతతో పనిచేస్తాను. నీటి, రహదారులు, పారిశు ధ్యం, సంక్షేమ పథకాల అమలు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాను.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలతో కలిసి సుమారు 100 మందికి పైగా పాల్గొన్నారు. ప్రజలు అభ్యర్థి చింతకాయల రాము గారికి తమ పూర్తి మద్దతు తెలియజేసి, వార్డు అభివృద్ధికి కలిసి పనిచేద్దామని హామీ ఇచ్చారు.అందువల్ల, రాబోయే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును రింగ్ (??) గుర్తుపై వేసి స్వతంత్ర అభ్యర్థి చింతకాయల రాము గారిని గెలిపించండి. మన వార్డు అభివృద్ధి కోసం మీ మద్దతు ఎంతో అవసరం.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం ఫిబ్రవరి 8, 2026

## 12వ తేదీన జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

●"అఖిలభారత రైతు- కూలీ సంఘం:( ఏఐకేఎంఎస్ ). జిల్లా కార్యవర్గం.
అధ్యక్షుడు:సనపపొమ్మయ్య.
●ప్రధాన కార్యదర్శి: బండపల్లి వెంకటేశ్వర్లు.



మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్స్ పొమ్మయ్య, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ...సమ్మె విషయమై ప్రకటన చేశారు. ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సమ్మెలో రైతాంగం, వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వంఅవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, వ్యవసాయ విధ్వంసకర చట్టాలను అ.భా.రై-కూసంఘం జిల్లా కమిటితీవ్రంగాఖండిస్తుందనిఅన్నారు. 29కార్మిక చట్టాలను 4కోడ్ లుగా మార్చి, 3రైతువ్యతిరేక చట్టాలను, అలాగే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా, బిజెపి ప్రభుత్వం పేరు మార్చి బీ.వీ-జి -రాం పథకాన్ని కొనసాగించటం, తద్వారా ఈ పథకాన్ని మొత్తంగా రద్దు చేసే కుట్ర జరుగుతుందన్నారు. తద్వారా గ్రామీణ భారతంలో అర్థాకలి, ఆకలి చావులు సంభవిస్తాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ దివాలా తీసి తీవ్రమైన సంక్షోభం నెలకొని దేశంలో అస్థిర పరిస్థితులు నెలకొనుతాయన్నారు పూర్తిగా ఆహార భద్రత లేకుండా పో తుందన్నారు. ఇటీవల అమెరికాతో ట్రెడ్ డీల్ చేసుకోవడం వలన అమెరికా నుండి భారత పాడి పరిశ్రమ ఉత్పత్తుల దిగుమతులు, అమెరికన్ మొక్కజొన్న దిగుమతుల వలన రైతాంగం తీవ్రంగా నష్టపోతూ భారత వ్యవసాయ రంగం కుదేలవుతుందన్నారు. తద్వారా భారత ప్రభుత్వం, మోడీ, అమెరికన్ ట్రంపు పాదాల ముందు మోకరిల్లి, ట్రంపు బెదిరింపులు, ఆదేశాల మేరకు వెనిజులా నుండి చమురు దిగుమతికి అంగీకరిస్తూ.... భారత ప్రజలను తీవ్రంగా మోసం చేస్తూ వచించిందన్నారు.కేంద్రంలోని హిందుత్వ, మనువాద బీజేపీ నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా దేశంలోనే అత్యంత విలువైన న 42 రకాల ఖనిజ సంపదను, విలువైన అటవీ సంపదను, సహజ వనరులను అప్పగించడం కోసమే ఆపరేషన్ కగార్ పేర నేటికీ నరమేధం కొనసాగిస్తుందన్నారు. ప్రశ్నించిన వారి గొంతు నొక్కుతూ... హక్కుల కోసం ఎదురు తిరిగి అడిగిన వారిని నిర్బంధాలపాలు చేస్తూ, తీవ్రంగా హింసిస్తూ జైలు పాలు చేస్తుందన్నారు. రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ... బీజేపీ చేసే కుట్రలను దేశావ్యాప్త సమ్మెతో ఎదుర్కొందామన్నారు.ముఖ్యంగా అసంఘటిత కార్మికుల తోపాటు గ్రామీణ పేదలు జీవనోపాధి కోల్పోయే ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. కార్మిక, రైతు హక్కుల కోసం ఫిబ్రవరి 12నాడు దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి నర్సిరెడ్డి, రంగన్న, సుమన్, వెంకటయ్య, కృష్ణతదితరులు పాల్గొన్నారు.

## సమర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించిన ఆటో ని సీజ్ చేసిన రవాణా శాఖ అధికారులు

మహబూబాబాద్ పట్టణంలోని కురవి రోడ్డు మార్గంలో అధిక మంది ప్రయాణికులతో వెళుతున్న ప్యాసింజర్ ఆటో ను రవాణా శాఖ అధికారులు సీజ్ చేశారు, ప్రభుత్వా నిబంధనలను ఉల్లంఘించి సమర్థ్యానికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకుని అతి ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న ఆటోను రవాణా శాఖ అధికారులు గుర్తించి వెంటనే వాహనాన్ని సీజ్ చేసి సంబంధిత వాహనదారుడుపై కేసు నమోదు చేయడం జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకుజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్, ఎస్పీ సంబంధిత రవాణా శాఖ అధికారులు ప్రయాణికులు, ప్రజల రక్షణ సౌకర్యార్థం ప్రత్యేక రోడ్డు భద్రత మాస ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, హెల్మెట్, సీట్ బెల్ట్ లేని ప్రయాణం సురక్షితం కాదని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ట్రాఫిక్ రూల్స్ నిబంధనలను పాటించాలని తద్వారా అందరికీ శ్రేయస్కారంగా ఉంటుంది అనే అంశంపై



విద్యాసంస్థలు బహిరంగ ప్రదేశాలలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## ఆహార భద్రతా శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలి,

●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,



మంచిర్యా ల జిల్లాలో ఆహార భద్రత శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆహార భద్రత అధికారి వాసురామ్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, ఆహార సంబంధిత వ్యాపార, వాణిజ్య సంస్థల నుండి ఆహార భద్రత శాఖ అధికారులు ఆహార నమూనాలు సేకరించి నాణ్యత ప్రమాణాలు పరీక్షించాలని తెలిపారు. ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలని, వివిధ యాజమాన్యాల కింద కొనసాగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను పరీక్షించాలని, ఆహార సంబంధిత వ్యాపార, వాణిజ్య సంస్థలలో కలిగి ఉన్న ఆహారం కాల పరిమితి, నాణ్యత పరీక్షించాలని, సంబంధిత సంస్థలు కలిగి ఉన్న ధ్రువపత్రాలు పరిశీలించాలని, సరైన పత్రాలు లేని సంస్థలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులు శుభ్రత ప్రమాణాలు పాటించేలా అవగాహన కల్పించాలని, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం నమూనాలను సేకరించి పరీక్షించాలని తెలిపారు. ఆహార సంస్థలకు సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ లను పరిశీలించి కాలపరిమితి ముగిసిన వాటి వివరాలతో సంబంధిత మున్సిపాలిటీ, జిల్లా పంచాయతీ శాఖ కార్యాలయానికి నివేదిక అందించాలని తెలిపారు. కాల పరిమితి ముగిసిన ఆహార పదార్థాలు లభించినట్లయితే పూర్తి వివరాలతో నివేదిక అందించాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆహార పదార్థాల నాణ్యత సంబంధించిన ఫిర్యాదుల కొరకు 7981904028 నంబర్ లో సంప్రదించవచ్చని, ఆన్ లైన్ లో https://foscos.fssai.gov.in వెబ్ సైట్ లో సంబంధిత వివరాలతో పాటు ఫోటో అప్ లోడ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఆహారం నాణ్యత, ట్రేడ్ లైసెన్స్ లపై ఫిర్యాదు చేయాలనుకునే వారు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని ఫుడ్ సేఫ్టీ విభాగంలో రాతపూర్వకంగా చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆహార భద్రత అధికారి మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో కోహెడబిఆర్ఎస్ నేతలు



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కోహెడకి చెందిన టిఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో శనివారం పాల్గొన్నారు. మునిసిపల్20వ వార్డు బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి మేకల వికాస్ యాదవ్ ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు ఒడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు కోహెడ మండల్ బి.ఆర్.ఎస్ పార్టీ పక్షాన 20వ వార్డులో గడప గడప తిరుగుతూ, ప్రతి ఒక్క ఓటరు ను స్వయంగా కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. మాజీ ఎంపీపీ తిప్పారం శ్రీకాంత్, కోహెడ మాజీ జడ్పి.టి. సి సభ్యులు పొన్నాల లక్ష్మణ్, కోహెడ మాజీ సర్పంచ్ మంద రాజయ్య, మాజీ కోహెడ మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు జాగిరి కుమారస్వామి గౌడ్, కోహెడ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తిని తిరుపతి గౌడ్, బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జాగిరి యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్తక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావుకు సన్మానం



పినపాక మండలం,బయ్యారం వర్తక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని వర్తక సంఘం అధ్యక్షులు గుండు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ గతంలో ఎంపీవోగా పనిచేసినప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ఆయన చురుకైన సహకారం అందించారని, ప్రస్తుతం ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించడం ఆనందకరమని,అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

అనంతరం ఈ బయ్యారం క్రాస్‌రోడ్ల వద్ద ఉన్న సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా క్రాస్‌రోడ్ ప్రాంతంలో ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా పబ్లిక్ టాయిలెట్ల సమస్యను పరిష్కరించాలని, అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వర్తక సంఘం నాయకులు భాస్కర్ రెడ్డి, మోహన్ రావు, లక్ష్మణ్, గీదా సాయి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీ ప్రభుత్వం సహకారంతోనే తెలంగాణ మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యం: మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్



కాగజ్ నగర్ పట్టణంలోని ఎస్పీయం క్రికెట్ గ్రౌండ్లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో విజయ సంకల్ప సభ ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పాల్గొని ప్రసంగించారు.సభలో ప్రసంగించిన ఆయన, నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వమే మున్సిపాలిటీలకు నిధులు ఇస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీల అభివృద్ధి కోసం రాష్ట్రం చేసిందేమీలేదని తెలిపారు. కేవలం గ్రామాల అభివృద్ధి కాకుండా పట్టణాల అభివృద్ధి మీద ప్రత్యేక దృష్టి సారించి ఖ×ణఖీ, 15వ ఆర్థిక సంఘం మరియు అమృత్ పథకాల కింద కేంద్రం నిధులు కేటాయిస్తుందని తెలిపారు. డ్రైనేజ్ వ్యవస్థ మెరుగు పరచడం కోసం మరియు పారిశుద్ధ్య నిర్వహణ కోసం భారీగా నిధులు కేటాయిస్తుందని తెలిపారు.ఆదిలాబాద్ ఎంపీ గోడం నాగేష్ మాట్లాడుతూ,తను రైల్వేస్టేషన్ అభివృద్ధి కోసం రూ.60 కోట్ల నిధులు తీసుకువచ్చానని , పలు రైళ్లకు హాల్టింగ్ కల్పించామని, రైల్వే అండర్ బ్రిడ్జీలతో పాటు ఓవర్ బ్రిడ్జీలు కూడా నిర్మిస్తున్నామని తెలిపారు.సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని, కేంద్ర నిధులను సక్రమంగా వినియోగించుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు. 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలోనూ, 2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలోనూ పట్టణ అభివృద్ధి జరగలేదని, పట్టణం మురికివాడ లాగా మారిపోయిందని తెలిపారు. ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణం కోసం మహారాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించి ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కృషి చేయాలని, అలాగే బెల్లంపల్లి నుండి గడ్చిరోలి వరకు జాతీయ రహదారి నిర్మాణం పనులు ప్రారంభించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫెడ్నవిస్ గారికి సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే గారు ముఖ్యమంత్రి గారిని శాలువాతో సత్కరించి మెమంటో అందజేశారు.ఈ విజయ సంకల్ప సభకు ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, మాజీ జిల్లా అధ్యక్షులు డా.కొత్తపల్లి శ్రీనివాస్, ప్రదీప్ రావు, మున్సిపల్ ఇంచార్జి భూమన్న, ఎస్టీ మూర్ఛ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట్నాక విజయ్, మాజీ జడ్పీటీసీ అరిగేలా నాగేశ్వర్ రావు, పీవీ రెడ్డి, సుహాసిని సిద్ధంశెట్టి, పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ కుమార్, మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ కొంద్ర మనోహర్ గౌడ్, కో కన్వీనర్ కొప్పుల శంకర్, గజానన్ అశోక్, చిలువేరు ప్రవీణ్, అరుణ్ లోయ, ప్రశాంత్, గంగాధర్ సహా అన్ని వార్డుల బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల కొరకు దరఖాస్తుల స్వీకరణ,

● మంచిర్యాల జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ కుమార్ దీపక్,



అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు అర్హులైన జర్నలిస్టుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాడ్యూల్ వెబ్ సైట్ ప్రారంభించడం జరిగిందని, 2026-28 సంవత్సరానికి గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనుందని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. మీడియా యాజమాన్యాలు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కొరకు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని, అట్టి జాబితాలో ఉన్న అభ్యర్థులు ఈ నెల 9వ తేదీ నుండి https://ipr.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు.

## గంజాయి అమ్ముతున్న నలుగురు యువకులపై కేసు నమోదు:

●మహబూబాబాద్ టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి...



మహబూబాబాద్ పట్టణంలో పెట్రోలింగ్ చేస్తుండగా స్థానిక బీసీ కాలనీ సమీపంలో నలుగురు యువకులు అనుమానాస్పదంగా ఉండి, పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే సిబ్బంది సహకారంతో వారిని పట్టుకుని వారిని విచారించగా వారిపేర్లు 1) జమనగుంట్ల భువనచందర్ తండ్రి పేరు బాబు, నివాసం నందమూరి నగర్ కాలనీ, మహబూబాబాద్, 2) ఐలబోయిన నరేష్, నివాసం ఇందిరా కాలనీ, మహబూబాబాద్, 3) బోడ వంశీ, నివాసం హనుమాన్ టెంపుల్ (బాబాగుట్ట), మహబూబాబాద్, మరియు పారిపోయిన వ్యక్తి 4) బానోతు అరవింద్ పందు జగ్యతండా, బయ్యారం మండలం అని చెప్పి, పారిపోయిన వ్యక్తి బానోత్ అరవింద్ అను అతడు అరకు ప్రాంతాల నుండి గంజాయిని తెచ్చి వారికి అమ్మేవాడని, అతని దగ్గర ఈ యువకులు గంజాయిని కొనుక్కొని తాగడమే కాకుండా ఇతరులకు విక్రయి స్తున్నట్టు ఒప్పుకున్నారు. వారిని చెక్ చేయగా వారి వద్ద నుంచి పొట్లాలుగా కట్టిన సుమారు 1,65,500/- రూ,,ల విలువైన 3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు, మరియు ఒక సెల్ ఫోన్ సీజ్ చేసి వారిపై కేసు నమోదుచేసి రిమాండ్ కు పంపినామని మహబూబాబాద్ టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు

## జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం.



పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ తెలిపారు. శనివారం పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆయన మాట్లాడుతూ, ప్రాక్టికల్ పరీక్షలు రెండు స్పెల్స్‌లో నిర్వహిస్తున్నామని చెప్పారు. వారం నుండి ప్రారంభమైన పరీక్షలు ఈనెల 11వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ పరీక్షలకు కేజీబీవీ కళాశాల విద్యార్థులు కూడా హాజరవుతున్నట్లు తెలిపారు.

పరీక్షలు పూర్తిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతున్నాయని, విద్యార్థులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131